సాక్షి 24|7
కుమురం భీం
శుక్రవారం 5-1-2018

17 నుంచి కందుల కొనుగోళ్లు

- జిల్లాలో నాలుగు కేంద్రాలు ఏర్పాటు
- మద్దతు ధర క్వింటాల్‌కు రూ.5,450

- వివరాలు 16లో▸

- జిల్లాలో క్రీడా మైదానాలు కరువు
- ఆసిఫాబాద్‌లోని మినీస్టేడియం పోలీసుల పరం
- కాటాలలో పూర్తికాని వైనం
- పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత
- క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

జిల్లాలో క్రీడల పరిస్థితి

ప్రభుత్వ పాఠశాలలు	1,243
విద్యార్థులు	84,493
ఆటస్థలాలు లేని స్కూళ్లు	488
పీడీ పోస్టులు మంజూరు	10
పనిచేస్తున్న వారు	9
పీఈటీలు	22
పనిచేస్తున్న వారు	14

‘విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యం. క్రీడలు ఆరోగ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్నిస్తాయి. ఇందుకోసం ప్రతిఒక్కరూ క్రీడల్లో రాణించాలి’ ప్రముఖులు తరచూ చెప్పే మాటలివి.



జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో ఏర్పాటు చేసిన పోలీస్ పరేడ్ గ్రౌండ్

ఆటలకు టాటా!

ఆసిఫాబాద్: జిల్లాలో ఆటలు కనుమరుగయ్యాయి. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వ్యాయామ ఉపాధ్యాయులు..పాఠశాలలకు అనుగుణంగా ఆటస్థలాలు లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. గతంలో జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటారు. కానీ కొత్త జిల్లా ఏర్పడ్డాక ఆసిఫాబాద్‌లోని గ్రౌండ్‌ను పోలీస్ పరేడ్‌కు కేటాయించారు. దీంతో ఆటలకు స్థలం లేకుండా పోయింది. అలాగే పాఠశాలలకు ఆటస్థలాలు లేకపోవడం - మిగతా 2లో▸

తిర్యాణిలోని గ్రామపంచాయతీ కార్యాలయం



పంచాయతీ ఆస్తులు పదిలం

- గ్రామపంచాయతీలకు జియో ట్యాగింగ్
- పారదర్శకత కోసం ప్రభుత్వం చర్యలు
- అక్రమాలకు అడ్డుకట్ట

తిర్యాణి(ఆసిఫాబాద్): గ్రామపంచాయతీల ఆస్తులు కాపాడడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పంచాయతీల ఆస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎలాంటి అక్రమాలకు తావులేకుండా జియో ట్యాగింగ్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతకాలం లెక్కలేకుండా పోయిన పంచాయతీల ఆస్తుల వివరాల లెక్కతేలనుంది. దీంతో ఇకనుంచి గ్రామ పంచాయతీల పరిధిలోని ఆవాసాలలో ఉన్న కట్టడాలు, నిర్మాణాలు, ఆస్తులు, రోడ్లను జియో ట్యాగింగ్ చేయనున్నారు. ఈ విధానంతో పంచాయతీల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఉంటాయి.

పంచాయతీలలోని ఆస్తులను జియోట్యాగింగ్ చేయడం ద్వారా దేశంలో ఎక్కడ నుంచైనా తెలుసుకునే అవకాశం కలగనుందని ప్రభుత్వం భావిస్తోంది. పంచాయతీల నిధులు పక్కదారి పట్టి అస్తులు అన్యాక్రాంతమై ఆర్థికంగా పంచాయతీలు ఆస్తిత్వం కోల్పోయే పరిస్థితితులు రాకుండా పకడ్బందీ ప్రణాళికతో - మిగతా 2లో▸

కుదుటపడుతున్న ఏజెన్సీ

- కొనసాగుతున్న పోలీస్ పహారా
- ఆదివాసీల జాతరల నేపథ్యంలో అప్రమత్తం
- ఉన్నతాధికారులు వెనక్కి.. ఏసీపీ, డీఎస్పీల ఆధ్వర్యంలో పోలీస్ ఫోర్స్
- గ్రామసభలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేస్తున్న పోలీసులు
- ఇరువర్గాల పెద్దలతో సమావేశాలు
- గురువారం మండల కార్యాలయాల్లో వినతిపత్రాలు ఇచ్చిన ఆదివాసీలు



ఆసిఫాబాద్‌క్రైం: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆదివాసీలు

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: ఆదిలాబాద్ ఏజెన్సీలో పరిస్థితి మెల్లమెల్లగా కుదుటపడుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీస్ యంత్రాంగం ఏజెన్సీని తమ చేతుల్లోకి తీసుకోవడంతోపాటు ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా చేసిన ఏర్పాట్లు సత్ఫలితాలు ఇస్తున్నాయి. ఆదివాసీల ప్రభావం అధికంగా ఉన్న ఉట్నూర్, నార్నూర్, సిర్పూర్(యు), కెరమెరి, లింగాపూర్, జన్నారం, దండేపల్లి, ఆసిఫాబాద్ తదితర మండలాల్లో జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది. ఏజెన్సీలో కొనసాగుతున్న 144 సెక్షన్‌ను ఈనెల 10వ తేదీ వరకు పొడిగించినప్పటికీ, ప్రజలను భయపెట్టే - మిగతా 2లో▸

7లో▸
మినీ FOCUS
సాగుచేద్దామా..
సేంద్రియ పత్తి!

కుదుటపడుతున్న ఏజెన్సీ

▶మొదటిపేజీ తరువాయి

వాతావరణం లేకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకుంది. దీంతో ఏజెన్సీ మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో కూడా అన్ని కార్యకలాపాలు సాధారణ స్థితిలో సాగుతున్నాయి. ఈ నెలలో ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు ప్రాంతాల్లో ఆదివాసీల జాతరలు జరగనున్న దృష్ట్యా ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా అధికార యంత్రాంగం జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాల ఎస్పీలు, కలెక్టర్లు ఏజెన్సీ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. మంచిర్యాల జిల్లా పరిధిలోని జన్నారం, దండేపల్లి, కాసిపేట వంటి ప్రాంతాల్లో సమస్యలు తలెత్తకుండా రామగుండం పోలీస్ కమిషనర్ విక్రమ్‌జిత్ దుగ్గల్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. మంచిర్యాల ఏసీపీ గౌస్‌బాబా, లక్సెట్టిపేట సీఐ ప్రతాప్ జన్నారంలోనే తిష్టవేసి పరిస్థితిని సమీక్షిస్తుండడంతో పాటు ఆదివాసీలను చైతన్యం చేసే కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు.

జాతరల నేపథ్యంలో టెన్షన్

ఈనెల 1వ తేదీ నుంచి నార్నూర్ మండల కేంద్రంలో ఖాన్‌దేవ్ జాతర మొదలైంది. మరో 15 రోజుల పాటు ఈ జాతర కొనసాగనుంది. కెరమెరి మండలంలో గత వారం రోజులుగా జంగుబాయి జాతర జరుగుతోంది. ఇటీవలే శంకర్‌లొద్ది జాతర ముగిసింది. గిరిజనులకు ఆరాధ్యుడైన హైమన్ డార్ఫ్ వర్ధంతి ఈనెల 11న జరగనుంది. ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామంలో ప్రతిష్టాత్మకమైన నాగోబా జాతర 16వ తేదీ నుంచి జరగనుంది. నాగోబా జాతర ముగిసిన వెంటనే బుడుందేవ్ జాతర ఉట్నూర్ మండలం షాంపూర్‌లో జరుగుతుంది. ఈనేపథ్యంలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతాయోమోనని పోలీస్ యంత్రాంగం ఆందోళన చెందుతోంది. అందుకే పోలీస్ యంత్రాంగం బందోబస్తు కొనసాగిస్తోంది.

ప్రజల్లో ఉద్రిక్తతలు తలెత్తకుండా...

మంచిర్యాల డీసీపీ వేణుగోపాల్‌రావు పర్యవేక్షణలో ఏసీపీ గౌస్‌బాబా నేతృత్వంలో జన్నారం మండలంలో ప్రత్యేక పోలీస్ పహారా కొనసాగుతోంది. 9 మంది ఎస్సైలు, 16 మంది ఏఎస్సైలు, 55 మంది కానిస్టేబళ్లు గత కొద్దిరోజులుగా ఇక్కడే మకాం వేశారు. ప్రస్తుతానికి పరిస్థితి అదుపులోనే ఉన్నప్పటికీ, అప్రమత్తంగా ఉంటున్నట్లు ఏసీపీ గౌస్‌బాబా 'సాక్షి'కి తెలిపారు. ఇదే తీరు ఏజెన్సీలోని అన్ని మండలాల్లో కొనసాగుతోంది. ఆదివాసీలు, లంబాడాల మధ్య ఉద్రిక్తత తలెత్తకుండా తండాల్లో, గ్రామాల్లో సభలు నిర్వహించే కార్యక్రమాన్ని పోలీసులు చేపడుతుండటం గమనార్హం. ప్రతి రోజు రెండు గ్రామాలను ఎంపిక చేసుకొని స్థానికులను పిలిచి ఆదివాసీలను చైతన్యం చేస్తున్నారు. పరస్పర దాడుల వల్ల హక్కులు సాధించుకోలేమని, ప్రభుత్వం ద్వారానే ఏదైనా సాధ్యమవుతుందని వివరిస్తున్నారు.

వెనక్కి వెళ్లిన ఉన్నతాధికారులు

ఉట్నూర్ గొడవల అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఐజీ, డీఐజీ కేడర్‌లోని పోలీసు అధికారులను ఏజెన్సీకి పంపించింది. పరిస్థితి అదుపులోకి రాగానే వారు వెళ్లిపోగా, డీఎస్పీ, ఏసీపీ స్థాయి అధికారులు ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఆదిలాబాద్, కుమురం భీం జిల్లాల ఎస్పీలు, కలెక్టర్లతో పాటు మంచిర్యాల కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ ఐటీడీఏ ఇన్‌చార్జి పీవోగా ఏజెన్సీలో తనకున్న సంబంధాలతో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

మహిళా రైతుకు సన్మానం



మహిళా రైతును సన్మానిస్తున్న మంత్రులు

తిర్యాణ(ఆసిఫాబాద్): మండలంలోని గుండాల గ్రామానికి చెందిన మహిళా రైతు రాయిసిడాం అనసూయకు ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించినందులకు విశ్రాంత వ్యవసాయాధికారుల సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 31న ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మంత్రుల సమక్షంలో సన్మానం జరిగింది. మండలంలోని గుండాల గ్రామంలో రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తూ పంటలు పండిస్తున్నారు. చెరువు మట్టితో, వరి పంటలను జీవామృతం, వాడి సేంద్రియ పద్ధతులతో వ్యవసాయం చేసినందుకు గుర్తింపుగా ఆమెను సన్మానించారని వ్యవసాయాధికారి తిరుమలేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రులు హరీశ్‌రావు, ఈటెల రాజేందర్, పోచారం శ్రీనివాస రెడ్డి, విశ్రాంత వ్యవసాయాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృపాకర్ రెడ్డి అనురాధలు అనసూయను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు తిరుమలేశ్వర్, గుండాల గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆటలకు టాటా!



కౌటాల: కౌటాలలోని మినీ స్టేడియం



కౌటాల: నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం

▶మొదటిపేజీ తరువాయి

విద్యార్థుల పాలిట శాపంగా మారింది.

ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసింది. పదో తరగతిలో వ్యాయామ విద్యకు యాభై మార్కులు కేటాయించారు. విద్యార్థులకు వారంలో కనీసం మూడు పీరియడ్లు వ్యాయామ విద్యకు కేటాయించాలి. పీడీలు, పీఈటీలు విద్యార్థులకు వ్యాయామ విద్యతోపాటు, ప్రాక్టికల్‌గా క్రీడలపై శిక్షణ ఇస్తారు. క్రీడలతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎదుగుతారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు ఉన్నత చదువులు, ఉద్యోగాల్లో కూడా ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించింది. విద్యార్థుల క్రమశిక్షణ విషయంలో వ్యాయామ ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర ఉంటుంది. కానీ విద్యార్థులకు క్రీడానైపుణ్యం అందడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రత్యేక కోచ్‌లు, ఆట స్థలాలు లేకపోవడంతోపాటు ఉన్న ఆటస్థలాల్లో కనీస వసతులు, పిచ్‌లు, కోర్టులు, రన్నింగ్ ట్రాక్‌లాంటి సౌకర్యాలు లేవు. దీంతో విద్యార్థులు క్రీడలకు దూరంగా ఉంటూ పాఠశాల విద్య పూర్తి చేయాల్సి వస్తోంది. ఇది లా ఉండగా పోలీస్, ఆర్మీ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రాక్టిస్ చేసేందుకు, జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే వారికి జిల్లా కేంద్రంలో క్రీడా మైదానం లేకపోవడం ఇబ్బందిగా మారింది.

పరేడ్ గ్రౌండ్‌గా మినీస్టేడియం

కొత్త జిల్లా ఏర్పాటై పదిహేను నెలలు గడుస్తున్నా క్రీడా మైదానంపై అధికారులు దృష్టి సారించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పట్టణంలోని జెడ్పీ గ్రౌండ్‌లో సుమారు రూ.1.5 కోట్లతో మినీస్టేడియం నిర్మించారు. మూడేళ్లపాటు నిర్మాణ పనులు చేపట్టారు. మినీస్టేడియంలో షాపింగ్ కాంప్లెక్స్, ఇండోర్ స్టేడియం, వాలీబాల్ కోర్టు, హాకీ కోర్టుతోపాటు అథ్లెటిక్స్ కోర్టు, వంద, రెండు వందల మీటర్ల రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాల్సి ఉంది. కానీ మూడేళ్లుగా పనులు పూర్తి కాలేదు. అలాగే కౌటాల మండల కేంద్రంలో సుమారు రూ.1.30 కోట్ల ప్రత్యేక నిధులతో నిర్మిస్తున్న మినీస్టేడియం, ఇండోర్ భవనం పనులు మూడేళ్లుగా కొనసాగుతున్నాయి. గతేడాది కాంట్రాక్టర్ పనులు నిలిపివేశారు. మినీస్టేడియం మైదానంలో ప్రస్తుతం విద్యుత్ స్తంభాలు అలాగే ఉన్నాయి. వాటిని తీయించాల్సి ఉంది. జిల్లా కేంద్రంలోని మినీస్టేడియంలో స్థానికులు, విద్యార్థులు నిత్యం క్రీడలు ప్రాక్టిస్ చేయడంతోపాటు ఉదయం, సాయంత్రం స్థానికులు మార్నింగ్ వాక్ చేసుకునే వారు. కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం మినీస్టేడియాన్ని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు కేటాయించారు. ప్రారంభంలో కొద్ది రోజులపాటు స్థానికులను స్టేడియంలోకి అనుమతించిన పోలీసులు భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం అనుమతించడం లేదు. దీంతో క్రీడాకారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. జిల్లా కేంద్రంలో వృద్ధులు, యువకులకు ఆరోగ్య రీత్యా కనీసం మార్నింగ్ వాక్ చేయలేని దుస్థితి నెలకొంది. కొత్త జిల్లా ఏర్పాటు అనంతరం జిల్లా యువజనుల క్రీడాశాఖ అధికారిని కేటాయించినా, క్రీడా మైదానాలు, కోచ్‌లు లేకపోవడంతో విద్యార్థులకు వ్యాయామ విద్య అందడం లేదు.

ప్రాక్టీస్‌కు ఇబ్బందవుతోంది



క్రీడలంటే నాకు చాలా ఇష్టం. గతంలో ఖోఖో, హ్యాండ్‌బాల్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో జిల్లా స్థాయిలో పాల్గొన్నా. పాఠశాలకు ఆటస్థలం లేకపోవడంతో ప్రాక్టిస్ చేయడం ఇబ్బందవుతోంది. క్రీడా మైదానం ఏర్పాటు చేయాలి.

– రవీందర్, 8వ తరగతి, ఖోఖో జిల్లా స్థాయి క్రీడాకారుడు, జెడ్పీ హైస్కూల్, ఆసిఫాబాద్

ఆటలకు దూరమవుతున్నాం



పాఠశాలకు క్రీడా మైదానం లేకపోవడంతో ఆటలకు దూరమవుతున్నాం. గతంలో రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొన్నా. ప్రస్తుతం ప్రాక్టిస్ చేసేందుకు ఆటస్థలం లేకపోవడంతో చదువుకే పరిమితమవుతున్నాం.

– ఇంద్రవర్మ, 8వ తరగతి, జెడ్పీ హైస్కూల్, ఆసిఫాబాద్

స్పోర్ట్స్ అకాడమీకోసం ప్రతిపాదనలు పంపాం



జిల్లా కేంద్రంలోని మినీస్టేడియం పోలీసుల అధీనంలో ఉంది. జిల్లా కేంద్రంలో ట్రైబల్ స్పోర్ట్స్ అకాడమీ కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ఇందుకోసం కనీసం 15 ఎకరాల స్థలం అవసరముంటుంది. ప్రస్తుతం ఉన్న మినీస్టేడియంలో 200 మీటర్ల అథ్లెటిక్స్ పోటీలకే అవకాశం ఉంది. స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటైతే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. వాలీబాల్, కబడ్డీ, హాకీతోపాటు 400 మీటర్ల పరుగు పోటీలు నిర్వహించవచ్చు.

– శ్రీనివాస్, జిల్లా క్రీడాశాఖ అధికారి

పంచాయతీ ఆస్తులు పదిలం

▶మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం జియో ట్యాగింగ్‌పై కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధుల విషయంలో పారదర్శకత పాటించడానికి నేషనల్ అసెట్ డైరెక్టరీ(ఎన్ఏడీ) సాఫ్ట్‌వేర్‌ను కేంద్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది.

కేంద్రం రూపొందించిన ఈ సాఫ్ట్‌వేర్‌తో గ్రామపంచాయతీల పూర్తి వివరాలను దేశంలో ఎక్కడి నుంచైనా సులువుగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా ఆయా పంచాయతీల పరిధిలో గల వివిధ రకాల ఆస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. వీటి ఆధారంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రాబోయే రోజుల్లో నిధులు కేటాయించనున్నాయి. ఇందుకోసం పంచాయతీ అధికారులకు ఒక దఫా శిక్షణ ఇచ్చారు. జిల్లాలో 173 గ్రామపంచాయతీలు ఉండగా 1,148 ఆవాసాలు ఉన్నాయి. జిల్లాలోని గ్రామపంచాయతీల పరిధిలో రూ.కోట్ల ఆస్తులు ఉన్నా వాటిని పాలకవర్గాలు పట్టించుకోవడం లేదనే భావన ఉంది. కొందరికి తమవి కావనే భావన కూడా ఉండడంతో పంచాయతీల అస్తులకు భద్రత కరువైంది. ఉపాధిహామీ పథకం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, ఇతర శాఖల ద్వారా నిధులు కేటాయింపులు జరిగినా పంచాయతీలు అనుకున్న స్థాయిలో అభివృద్ధి సాధించడంలేదు. జియో ట్యాగింగ్ విధానం అమలు చేస్తే ఆస్తులకు భద్రతతోపాటు అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.

జియో ట్యాగింగ్ దేనికంటే..

గ్రామపంచాయతీలలోని భవనాలు, ఇళ్లు, శ్మశాన వాటికలు, పాఠశాలలు, విద్యుత్ స్తంభాలు, సెల్‌టవర్ల వివరాలు, సీసీరోడ్లు, తాగునీటి ట్యాంకులు, భూములు, తదితర ఆస్తులు, వాటి వివరాలను జియో ట్యాగింగ్‌తో ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తారు. దీంతో పంచాయతీల ఆస్తులు ఆక్రమణలకు గురైనా, వివిధ రకాల పనులను మళ్లించినా దేశంలో ఎక్కడి నుంచైనా తెలుసుకునే అవకాశం ఉంది. పంచాయతీల్లో పారదర్శకత కోసం జియో ట్యాగింగ్ చేయడంతో పంచాయతీలకు లబ్ధిచేకూరనుంది. అంతే కాకుండా ఇళ్ల నిర్మాణం ఎక్కువ చేసి తక్కువ రికార్డు చేసినా, పంచాయతీకి లబ్ధిదారుడు పన్ను తక్కువ చెల్లించకపోయినా తెలుసుకునే అవకాశం ఉంటుంది.

అక్రమాలకు తావుండదు

గ్రామ పంచాయతీల ఆస్తులకు జియో ట్యాగింగ్ చేయడంతో ఎలాంటి అక్రమాలు, అవినీతికి తావు లేకుండాపోతుంది. ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. అందరి ఆస్తులకు భద్రత ఉంటుంది. స్థలాలు ఆక్రమణలు జరుగకుండా నిరోధించవచ్చు. జియో ట్యాగింగ్‌తో ఒక్క ఫొటోతోనే కట్టడాలకు, నిర్మాణాలకు, ఇళ్లకు సంబంధించిన వివరాలు ఫొటో క్యాప్చర్ వల్ల ఒక్క క్షణంలో తెలిసిపోతుంది. ఇంటికి ట్యాక్సు, ఇంటి విలువ ట్యాగింగ్‌లో తెలిసిపోతుంది.

– గంగాధర్‌గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి

మూడేళ్లుగా ప్రేమించి కాదంటున్నాడు

- ప్రియుని ఇంటిఎదుట ప్రియురాలి బైఠాయింపు

చెన్నూర్‌రూరల్: వివాహం జరిగి ఇద్దరు పిల్లలు ఉన్నప్పటికీ మరో అమ్మాయిని ప్రేమించి మోసం చేసిన ఘటన మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలంలోని సుద్దాల గ్రామంలో వెలుగు చూసింది. బాధితురాలు స్వప్న తెలిపిన వివరాల ప్రకారం సుద్దాల గ్రామానికి చెందిన ఎగుడ తిరుపతి ఆర్‌ఎంపీ వైద్యునిగా, ఎల్‌ఐసీ ఏజెంటుగా పని చేస్తున్నాడు. తిరుపతికి గతంలోనే వివాహంకాగా ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. గ్రామ సమీపంలోని తుర్కపల్లికి చెందిన డోంగిరి స్వప్నతో అయిదు సంవత్సరాల క్రితం పరిచయం ఏర్పడింది. మూడేళ్ల క్రితం పరిచయం కాస్తా ప్రేమగా మారింది. తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించడంతో ఇద్దరు కలిసి రెండు సార్లు భద్రాచలం, ఒకసారి తిరుపతి ప్రాంతాలకు వెళ్లి వచ్చారు. ఏడాదిగా మంచిర్యాలలో ఒక గదిని అద్దెకు తీసుకున్న తిరుపతి స్వప్నను అక్కడే ఉంచి ప్రతిరోజు వచ్చి వెళ్లేవాడు. మూడునెలల క్రితం తనను పెళ్లి చేసుకోవాలని తిరుపతిని కోరగా నిరాకరించాడు. దీంతో స్వప్న ఆత్మహత్యకు పాల్పడగా ఆసుపత్రిలో చికిత్స చేయించాడు. రూ.3లక్షలు ఇస్తా తన జోలికి రావద్దని చెప్పడంతో స్వప్న నిరాకరించింది. తమ ప్రేమ విషయం అందరికి తెలిసి పోయిందని, తనను పెళ్లి చేసుకోవాలని గురువారం నేరుగా తిరుపతి ఇంటికి వెళ్లి అడగగా నిరాకరించి గోడ దూకి పారిపోయాడు. దీంతో స్వప్న అతని ఇంటిముందు బైఠాయించింది.


ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయించిన స్వప్న

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

- కరీంనగర్‌లో ఘటన


రాజేంద్రప్రసాద్(ఫైల్)

మందమర్రి(చెన్నూర్): మందమర్రికి చెందిన గిరిమల్ల రాజేంద్రప్రసాద్(37) బుధవారం రాత్రి కరీంనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పట్టణంలోని మూడోజోన్‌లో నివాసం ఉంటున్న గిరిమల్ల వెంకటి, ఎల్లమ్మ దంపతుల పెద్ద కుమారుడు రాజేంద్రప్రసాద్ కరీంనగర్‌లోని అపోలో రిచ్ హాస్పిటల్‌లో బయోటెక్నాలజీ ఇంజనీరుగా పనిచేస్తూ అక్కడే ఉంటున్నాడు. బుధవారం రాత్రి తన సోదరుడు సుధీర్‌తో కలిసి కారులో ప్రయాణిస్తుండగా నగునూర్ సమీపంలోని ప్రతిమ ఆసుపత్రి వద్దకు రాగానే అతివేగంగా వచ్చిన లారీ కారును ఢీకొట్టింది. దీంతో కారు బోల్తాపడగా రాజేంద్రప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. సుధీర్‌కు తీవ్రగాయాలు కావడంతో అపోలో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాజేంద్రప్రసాద్‌కు భార్య కల్పన, కూతురు, కుమారుడు ఉన్నారు.

కోళ్లపందేల స్థావరంపై టాస్క్‌ఫోర్స్ దాడులు

- నలుగురు అరెస్టు
- 4మోటార్ సైకిళ్లు, 4సెల్‌ఫోన్లు, రూ. 5.500 నగదు స్వాధీనం


పోలీసుల అదుపులో నిందితులు

మంచిర్యాలక్రైం: మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని చెంచువాడ, ఎస్సీ కాలనీ, పాతక ళ్లబట్టి సమీపంలో ఉన్న కోళ్ల పందేల స్థావరాలపై మంచిర్యాల టాస్క్ ఫోర్స్ సీఐ సారీలాల్ గురువారం దాడులు నిర్వహించారు. ఈ దాడిలో కోళ్ల పందాలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టుచేసి నాలుగు మోటార్ సైకిళ్లు, నాలుగు సెల్‌ఫోన్లు, రూ.5,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మందమర్రి ఎస్సై భాస్కర్‌కు అప్పగించి కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ దాడిలో టాస్క్ ఫోర్స్ సిబ్బంది సంపత్‌కుమార్, వెంకటేశ్, ఎస్‌బీ అలీ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం


దగ్ధమైన ఇల్లు



కాలిపోయిన సర్టిఫికెట్

రూ. 4లక్షల ఆస్తినష్టం

భైంసారూరల్: మండలంలోని కోతల్‌గాంలో గురువారం షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన జైరాం తన కుటుంబ సభ్యులతో వ్యవసాయ పనులకు వెళ్లాడు. ప్రమాద వశాత్తు ఇంట్లో చెలరేగాయి. సమాచారం తెలుసుకున్న కుటుంబీకులు వచ్చేసరికే ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న 2 క్వింటాళ్ల కందులు, నిత్యావసర సరుకులు, రూ.30వేల నగదు, వ్యవసాయ భూముల పత్రాలు, ఆధార్, రేషన్‌కార్డులు, పిల్లల విద్యార్హత సర్టిఫికెట్‌లు అన్ని కాలిపోయాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు సంఘటన స్థలానికి వెళ్లడంతో అప్పటికే గ్రామస్తులంతా బకెట్‌లు, బిందెలతో నీటిని పోసి మంటలను అదుపుచేశారు. వీఆర్వో రాజేశ్వర్ పంచనామా నిర్వహించి రూ.4లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. కాగా ఈ అగ్ని ప్రమాదం షార్ట్ సర్క్యూట్‌తో జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య


మోహన్ మృతదేహం

జైనథ్(ఆదిలాబాద్): మండలంలోని సాంగ్వి గ్రామానికి చెందిన చుక్కబొట్ల మోహన్ (22) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పుల్లయ్య తెలిపారు. మోహన్ గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. తాగొద్దని తల్లిదండ్రులు మందలించినా పట్టించుకోలేదు. గురువారం ఉదయం తాగిన మైకంలోనే మోహన్ పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. రాగానే విపరీతంగా వాంతులు చేసుకోవడంతో తాను పురుగుల మందు తాగినట్లు కుటుంబ సభ్యులకు చెప్పాడు. దీంతో హుటాహుటిన అతన్ని మ్యాక్స్ వాహనంలో జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించగా పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని తండ్రి లస్మన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

- మూడుకిలోల గంజాయి స్వాధీనం


నిందితున్ని అదుపులోకి తీసుకున్న సీఐ

మంచిర్యాలక్రైం: స్ట్రింగ్ ఆపరేషన్ నిర్వహించి మంచిర్యాల రైల్వేస్టేషన్ బీ క్యాబిన్ సమీపంలో గంజాయి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న ఓ వ్యక్తిని మంచిర్యాల టాస్క్ ఫోర్స్ సీఐ సారీలాల్ పట్టుకున్నట్లు తెలిపారు. రామగుండం టాస్క్ ఫోర్స్ ఏసీపీ విజయసారథి ఆదేశాల మేరకు తమకు అందిన పక్కా సమాచారంతో రైల్వేస్టేషన్ బీ క్యాబిన్ సమీపంలో మంచిర్యాల రాజీవ్‌నగర్‌కు చెందిన గంజాయి కేసులో పాత నేరస్తుడైన అరికె సంపత్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి మూడుకిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు. చాకచక్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ సీఐ సారీలాల్, సిబ్బంది సంపత్‌లను సీపీ విక్రమ్‌జిత్ దుగ్గల్ అభినందించారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

పెంబి(ఖానాపూర్): ఖానాపూర్, పెంబి మండలాల్లోని పలు గ్రామాల్లో హైదరాబాద్ నుంచి వచ్చిన అటవీ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. విజిలెన్స్ డీఎఫ్‌వో ఎస్.రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి పెంబి మండలం మందపల్లి పంచాయతీ పరిధిలోని నాగాపూర్‌లో నిర్వహించిన దాడిలో 67 దుంగలతో పాటు ఒక కలప కోత యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్‌తో పాటు సత్తన్‌పల్లి పంచాయతీ పరిధిలోని రాంరెడ్డి పల్లె తదితర చోట్ల నిర్వహించిన దాడుల్లో పలు కలప దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఖానాపూర్ రేంజ్ పరిధిలోని అటవీ ప్రాంతంలోనూ గురువారం సాయంత్రం వరకు అధికారులు పర్యటించారు. దాడుల్లో విజిలెన్స్ ఎఫ్‌ఎస్‌వోలు రవికిరణ్, సీతారాములు, ఎఫ్‌బీవో హమీద్, డ్రైవర్ సుదర్శన్, తదితరులు ఉన్నారు.


ఖానాపూర్ కార్యాలయంలో విజిలెన్స్ సిబ్బంది


విజిలెన్స్ అధికారులు పట్టుకున్న కలప కోత యంత్రం

తల్లీ, కుమారుడు ఒకేరోజు మృతి

- చేపలవేటకు వెళ్లి కుమారుడు, అనారోగ్యంతో తల్లి

తలమడుగు(బోథ్): ఒకేరోజు తల్లీకుమారుడు మృతి చెందిన సంఘటన మండలంలోని సుంకిడిలో గురువారం చోటు చేసుకుంది. చేపలవేటకు వెళ్లిన కుమారుడు నీటమునిగి మృతి చెందగా అనారోగ్యంతో బాధపడుతు న్న తల్లి కన్నుమూసిన సంఘటన ఆకుటుంబంలో విషాదాన్ని నింపింది. సందర్ల నరసింహులు(57)గురువారం సుంకిడి, ఉండమ్ గ్రామాల మధ్యలో ఉన్న వాగులో చేపలు పట్టేందుకు వెళ్లాడు. చేపలుపట్టే క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగి ఊపిరాడక మృతి చెందాడు. మధ్యాహ్నం మృతదేహం బయటికి తేలడంతో గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని రిమ్స్‌కు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుబ్బారావు తెలిపారు.

ఒకే కుటుంబంలో రెండు దహన సంస్కారాలు

మండలంలోని సుంకిడిలో తల్లీకొడుకులు ఒకేరోజు మృతి చెందడంతో ఆకుటుంబ సభ్యులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. ఇద్దరికి వేరువేరుగా దహనసంస్కారాలు నిర్వహించారు. నర్సింహులు కుమారుడు గతేడాది ఇదే చెరువు లోపడి మృతి చెందాడు.

పురుగుల మందుతాగి వ్యక్తి ఆత్మహత్య

కాగజ్‌నగర్‌రూరల్(సిర్పూర్): మండలంలోని సీతానగర్ గ్రామపంచాయతీ పరిధి గంగన్నగూడెంకు చెందిన మొల్కూర్ మోహన్(32) బుధవారం రాత్రి పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై జి.సుధాకర్ గురువారం తెలిపారు. మోహన్ తండ్రి మొల్కూర్ రాజయ్యను అతని భార్య అమృత ఇటీవల హత్య చేసింది. ఈ కేసులో తన భార్యతో పాటు హత్యలో పాల్గొన్న ఇతరులను పోలీసులు అరెస్టు చేశారు. ఒకవైపు తన తండ్రి మృతి చెందడం, మరోవైపు భార్య అరెస్టు కావడంతో మనస్తాపానికి గురై పురుగుల మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ–కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

గుంటూరు వాతావరణం
ఆదిలాబాద్ వాతావరణం
గరిష్ఠం కనిష్ఠం
30.2/16.0
28.9/07.0

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్



మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం



బాసర ఆలయ సమాచారం

బాసర : అన్నదానం రోజు 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు ..దర్శన వేళలు

ఉదయం : 04.00 దేవాలయం తెరుచుట, 07.30 గం॥ వరకు శ్రీ అమ్మవారి అభిషేకం, అలంకరణ, హారతి, ప్రసాదాల వితరణ 07.30–12.30గం వరకు సర్వదర్శనం

మధ్యాహ్నం: 12గం॥–12,30 గ॥ వరకు నివేదన హారతి, 12.30 నుండి 2 వరకు ద్వారబంధనం, 2 గంటల నుంచి 6 గంటల వరకు సర్వదర్శన, ఇతర పూజలు

సాయంత్రం : 6.30నుంచి ప్రదోషపూజ, 10.30 గంటలకు మహా- హారతి తీర్థప్రసాదం, ద్వారబంధనం, ఇతర పూజలు

అమ్మవారి ఆలయంలో ముఖ్య పండుగలు

శ్రీవ్యాసపౌర్ణమి–దసరా నవరాత్రోత్సవాలు
శ్రీ వసంత పంచమి – మహాశివరాత్రి

ఫోన్ నంబర్లు ....

గదుల కొరకు	08752–255503
ఈవో కార్యాలయం	255550
కార్యనిర్వహణాధికారి	255903
రైల్వేస్టేషన్	255504
పోలీస్ స్టేషన్	255120
వైశ్యసత్రం	255521
బ్రాహ్మణ సత్రం	255522





Padi-Panta

రైతుల సిరి.. శ్రీవరి



శ్రీవరి విధానంలో పొట్టపెల్లి(కె)లో నాటు వేస్తున్న మహిళలు

- అధిక దిగుబడికి నూతన పద్ధతి
- లాభాలనిస్తున్న శ్రీవరి సాగు

లక్ష్మణచాంద(నిర్మల్): భూసారాన్ని కాపాడుకుంటూ సహజ పద్ధతిలో వ్యవసాయం చేయగలిగే పద్ధతుల్లో ఈ మధ్య కాలంలో చాలా ప్రాచుర్యం పొందిన పద్ధతి శ్రీవరి సాగు. దీన్ని ఆంగ్లంలో సిస్టమ్ ఆఫ్ రైస్ ఇంటెన్సిఫికేషన్ అని అంటారు. శ్రీ వరి సాగులో ముఖ్యంగా ఆరు రకాల యాజమాన్య పద్ధతులున్నాయి.

1. లేత నారునాటడం

- 8 నుంచి 12 రోజుల వయసు గల రెండు ఆకుల నారును మాత్రమే ఈ పద్ధతిలో నాటాలి. దీని వల్ల అధిక సంఖ్యలో పిలకలు వస్తాయి. వేర్లు బాగా వ్యాపిస్తాయి.

2. నాటడంలో జాగ్రత్తలు..

- నారుమడి నుంచి మొక్కను జాగ్రత్తగా వేరు, బురద, గింజతో సహా తీసి పొలంలో పైపైన నాటాలి.
- లోతుగా నాటవద్దు. ఇందువల్ల మొక్క ఒత్తిడికి గురికాకుండా తీసేప్పుడు సులభంగా ఉండి సజీవంగా ఉంటుంది. త్వరగా పెరిగి అధిక పిలకలు వస్తాయి.

3. మొక్కల మధ్య దూరం పాటించడం

- మొక్క మొక్కకు, సాలు సాలుకు మధ్య 25 సెంటీమీటర్ల దూరం ఉండేట్టు చూడడం ముఖ్యం.



శ్రీవరి సాగు పద్ధతిలో నారు మడి..

4. కలుపు నివారణ పద్ధతులు

- నీరు నిల్వకుండా చూడాలి, కలుపు సమస్య లేకుండా చుసుకోవాలి.
- కోనోవీడర్ రోటరీ సహాయంతో పది రోజుల కోసారి కలుపు తీయాలి.
- కలుపు మొక్కలు పచ్చిరొట్టగా మారితే ఎరువుగా కూడా ఉపయోగించుకోవచ్చు.

5. నీటి యాజమాన్య పద్ధతులు

- వరికి నీరు అవసరమే కానీ నీటిలో పెరిగే మొక్క కాదన్న విషయం కూడా మనం గమనించాలి.
- నీరు ఎక్కువైతే ఆ నీరు బయటకు పోవడానికి వీలుగా ప్రతి 5 మీటర్లకు ఒక కాలువను ఏర్పాటు చేసుకోవాలి. ఒక్కో మొక్కకు 50 నుంచి 100 బలమైన పిలకలు వస్తాయి. దీంతో అధిక దిగుబడులు వస్తాయి.

6. సేంద్రియ ఎరువులు మేలు



- శ్రీ వరి సాగుకు సేంద్రియ ఎరువులు వాడడంతో భూసారం పెరిగి అధిక ధిగుబడులు వస్తాయి.
- గడ్డి కూడా ఎక్కువగా వస్తుంది. అంతేకాకుండా 10 రోజుల ముందుగానే కోతకు వస్తుంది.
- సూక్ష్మపోషకాలను విరివిగా వాడుతూ అవసరమైనప్పుడు మాత్రమే రసానిక ఎరువులు వాడాలి.

మేలైన పద్ధతి శ్రీవరి సాగు..

రైతులకు తక్కువ సమయంలో అధిక దిగుబడులు పొందడానికి శ్రీవరి సాగు మేలైన పద్ధతి. దీన్ని మండలంలోని పొట్టపెల్లికే గ్రామంలో ఇటీవలే ప్రారంభించాం. మిగతా గ్రామాల రైతులు కూడా ఈ విధానంలో వరిని సాగుచేస్తే మంచి లాభాలు గడించే అవకాశం ఉంది.

– సంతోశ్, ఏఈవో, లక్ష్మణచాంద



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

రోడ్డు నిర్మించండి



కచ్చా రోడ్డు

కెరమెరి: మండలంలోని కర్పెతగూడ, రావుజీగూడ గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. ప్రతిసారీ వేసిన మట్టి మట్టి రోడ్డు కొద్ది రోజులే ఉంటుంది. తరువాత కష్టాలు మళ్లీ మొదలవుతాయి. బీటీ వేయాలని అధికారులకు చాలాసార్లు విన్నవించాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి.

– ఆత్రం లింగు, కర్పెతగూడ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8341332956

న్యూస్ బాక్స్

ఆలయ కమిటీ కార్యవర్గం

తిర్యాణి: గోండి ధర్మగురువు పాహుండి కుపార్‌లింగో దేవస్థాన కమిటీ కార్యవర్గం ఎన్నికలు బుధవారం ఏకగ్రీవంగా నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆత్రం లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా కుడ్మెత కిష్టు, పంద్రం భగవంతరావు, కుర్సెంగ బాదీరావు, రాయిసిడాం అచ్యుతరావు, ప్రధాన కార్యదర్శి కుర్సెంగ మోతీరాం, పెందోర్ ధర్మ, వెల్మల రాజం, చాహ్కాటి దస్రు, మడావి గోపాల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఆహ్వానకమిటీ సభ్యులుగా జెడ్పీటీసీ వెడ్మ కమల, కోట్నాక గణపతిరావు, ఆడతాను, కోట్నాక యాదవరావు, వెడ్మ యశ్వంతరావు, కార్యనిర్వాహక కమిటీ దుర్వ రాము, సిడాం యేసు, సిడాం తులసీరాం, ఆత్రం యాదోషా, సిడాం లింబారావు, క్రీడా నిర్వహణ కమిటీ సభ్యులుగా కుర్సెంగ శ్రీనివాస్, మడావి శేఖు, పెందోర్ సుభాశ్, కోట్నాక సత్పతిరావులు ఎన్నికయ్యారు.

ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి



సీఐ బాలాజీ

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సీఐ బాలాజీ వరప్రసాద్ అన్నారు. ఇటీవల కొత్తగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం గురువారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్, వివేకానందచౌక్, అంబేద్కర్‌చౌక్ ప్రాంతాల్లో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. దీన్ని త్వరలో సరి చేస్తానని చెప్పారు. రోడ్లపై తోపుడు బండ్లు తొలగించాలని కోరారు. వ్యాపారులు దుకాణాల్లోని సామాన్లు బయట పెడితే జరిమాన విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఆయాలు లేక అవస్థలు

- ఆయా పనులు చేస్తున్న అంగన్‌వాడీలు
- ఆటపాటలకు దూరమవుతున్న చిన్నారులు



శిథిలావస్థకు చేరుకుంటున్న ఎస్సీకాలనీ అంగన్‌వాడీ కేంద్రం



ఎస్సీకాలనీ కేంద్రంలో చిన్నారులకు భోజనం వడ్డిస్తున్న కార్యకర్త

భర్తీ కానీ ఆయా పోస్టులు

చదువు మినహా చిన్నారులకు సపర్యాలు చేసే ఆయాలు లేక పోవడంతో అంగన్‌వాడీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఒక అంగన్‌వాడీ రెండు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. గడిచిన కొన్నేళ్లుగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాల పోస్టులు భర్తీ కాక పోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.

కెరమెరి: మండలంలో 79 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అందులో 14 మినీ అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. 65 మంది అంగన్‌వాడీలు ఉండగా.. గర్భిణులు, బాలింతలు 600 మంది వరకు ఉన్నారు. ఆరు మాసాల నుంచి ఐదేళ్ల వరకు ఉన్న చిన్నారులు దాదాపు 3100. అయితే ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంతో పాటు మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు ఉండాల్సి ఉండగా 23 కేంద్రాల్లో ఆయాలు లేరు. దీంతో ఆయా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న అంగన్‌వాడీలే ఆయాయలుగా, అంగన్‌వాడీలుగా విధులు నిర్వహిస్తున్నారు. దీంతో చిన్నారులు ఆటలు, పాటలు, ప్రీస్కూల్‌కు దూరమవుతున్నారు. అలాగే ఎస్సీకాలనీ, సుల్తాన్‌గూడ, గోయగాం తదితర గ్రామాల్లో ఉన్న కేంద్రాలు శిథిలావస్థకు చేరాయి.

ఒక ఉద్యోగం.. రెండు విధులు..

కెరమెరి, గోయగాం, సాంగ్వి, కొఠారి, ఖైరీ తదితర పంచాయతీల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు లేక పోవడంతో అంగన్‌వాడీలే ఆయాలుగా మారారు. ఒక ఉద్యోగం ఉన్నప్పటికీ రెండు రకాల విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఆయాలు 9 గంటలకు కేంద్రాలకు వచ్చి చిన్నారులను ఇంటి నుంచి తీసుకరావడం, కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచడం, వంట చేయడం, చిన్నారులకు భోజనం వడ్డించడం, సాయంకాలం మళ్లీ పిల్లలను వారివారి ఇళ్లల్లో వదిలిపెట్టి రావడం లాంటి అనేక పనులు తమ భుజాలపై మోయాల్సి వస్తోంది.

ఆటా పాటలకు దూరంగా చిన్నారులు..

ఆయాలు లేక పోవడంతో చిన్నారులు ఆటాపాటలకు దూరమవుతున్నారు. ప్రతి రోజూ బొమ్మలతో ఆటలు ఆడించడం, అభినయ గేయాలు, పాటలు పాడించడం, నృత్యం చేయించడం లాంటివి చేయాల్సి ఉన్నప్పటికీ ఆయాలు లేక పోవడంతో అంగన్‌వాడీలపై పెను భారం పడింది. తక్షణమే అధికారులు స్పందించి ఆయాలను భర్తీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

చాలా కష్టమవుతోంది



పిల్లలను తీసుకురావడం, వంటలు చేయడం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ప్రతీ రోజు ఊడవడంతో భారం పడుతోంది. దీంతో చిన్నారులకు ప్రతి రోజూ చేసే కార్యక్రమాలు చేయలేక పోతున్నాం.

– గుణసుందరి, ఎస్సీకాలనీ, కార్యకర్త

నాలుగేళ్లుగా ఆయా లేదు



నాలుగేళ్లుగా ఆయా లేకపోవడంతో చాలా ఇబ్బందవుతోంది. ఆయా పోస్టును భర్తీ చేయాలని అధికారులకు విన్నవించాం. అన్ని పనులు చేయాల్సి వస్తోంది. పిల్లలకు సపర్యాలు చేయాల్సి వస్తోంది.

– ఎస్.తాయిబాయి, సుల్తాన్‌గూడ–1, కార్యకర్త

భారం తప్పదు



మండలంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేశాం. మరో వారం, పక్షం రోజుల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ కావచ్చు. నూతన ఆయాలు వచ్చే వరకు భారం తప్పదు.

– రాజశ్రీ, సూపర్‌వైజర్, కెరమెరి

'ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం వ్యతిరేకం'

ఆసిఫాబాద్‌రూరల్/ఆసిఫాబాద్‌అర్బన్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శి పొన్నాల నారాయణ అన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం మాదిగల ఉద్యమాన్ని అనచివేసే ధోరణితో వ్యవహరింస్తోందన్నారు. న్యాయబద్ధంగా ఎమ్మార్పీస్ ఎస్సీ వర్గీకరణ డిమాండ్‌తో ముందుకెళ్తోందన్నారు. మంద కృష్ణమాదిగను అరెస్టు చేయ్యడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీస్ మండల అధ్యక్షుడు సాగర్, నాయకులు నరేష్, శ్రీనివాస్, ప్రవీన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పొన్నాల నారాయణ

విజయవంతం చేయాలి

ఆసిఫాబాద్‌క్రైం: ఈ నెల 7న సిర్పూర్(టి) మండలం అచ్చెల్లి గ్రామంలో నిర్వహించే మెట్ట భీమన్న యాత్రను విజయవంతం చేయలని అఖిల భారత ఆదివాసీ కొలవార్ మన్నెవార్ గిరిజన సంక్షేమ సేవా సంఘం జాతియ అధ్యక్షుడు సుంకె కిష్టయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో పాటుగా ఈ నెల 8 నుంచి 12 వరకు అన్ని గ్రామాల్లో జెండా పండుగా నిర్వహించాలని తెలిపారు.

రాష్ట్రంలో ఫ్యూడల్ పాలన

- ఎన్నికల హామీలను మరిచిన సీఎం
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి


మాట్లాడుతున్న చాడ వెంకటరెడ్డి

బెల్లంపల్లి: స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత మావోయిస్టులు, కమ్యూనిస్టుల ఎజెండాను అమలు చేస్తామని ప్రకటించిన కేసీఆర్ సీఎం అయ్యాక ఫ్యూడలిస్టుల ఎజెండాను అమలు చేస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి విమర్శించారు. గురువారం బెల్లంపల్లిలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నైజాం నమూనా పాలన సాగిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణకు సానుకూలమని ప్రకటించి, అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి అఖిల పక్షాన్నీ తీసుకెళ్తానని చెప్పిన సీఎం ఇంతవరకు ఆ ఊసెత్తడం లేదని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోవడం వల్లనే ఎమ్మార్పీఎస్ ఆందోళనలు చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కును పాలక ప్రభుత్వం అణిచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి పాలనలో దళితులపై జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు గుండా మల్లేశ్ మాట్లాడుతూ ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో సీపీఐ రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేరెళ్ల ఘటనకు నిరసనగా శనివారం సిద్దిపేట నుంచి నేరెళ్ల వరకు వామపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సీపీఐ కార్యదర్శి కలవేన శంకర్, నాయకులు డి.సత్యనారాయణ, ఎం.మల్లేశ్, సి.హెచ్.నర్సయ్య, ఎం.వెంకటస్వామి, డి.మల్లేశ్, ఎం.రాజేశ్, టి.మల్లయ్య పాల్గొన్నారు.

ఫోర్‌కే రన్‌కు విశేష స్పందన


గిరిజన విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న హీరో ప్రిన్స్


ఫోర్ కే రన్ లో యువతతో హీరో ప్రిన్స్

దస్తురాబాద్(కడెం): గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్, దస్తురాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 4కే రన్‌కు విశేష స్పందన లభించింది. ముఖ్యఅతిథిగా హాజరైన టాలీవుడ్ హీరో ప్రిన్స్ గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ సభ్యులు, సర్పంచ్, వివిధ పాఠశాలల విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం సభ్యులు ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు.

ఉత్సాహం నింపిన ఫోర్ కే రన్..

మండల కేంద్రం నుంచి మారుమూల కుగ్రామం అయిన గొండుగూడ వరకు విద్యార్థులు యువతతో కలిసి హీరో ప్రిన్స్ 4కే రన్‌లో పాల్గొనడం అందరిలో నూతనోత్సాహాన్ని నింపింది. ప్రిన్స్‌తో సెల్ఫీలు దిగడానికి యువత ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో

హాజరైన టాలీవుడ్ హీరో ప్రిన్స్

వివిధ గ్రామాల నుంచి రెండువేలకు పైగా ప్రజలు హాజరయ్యారు.

గిరిజన గ్రామం సందర్శన

గొండుగూడలో గిరిజనులు డప్పుచప్పుళ్లు, గుస్సాడీ నృత్యాలతో హీరో ప్రిన్స్‌కు సంప్రదాయ స్వాగతం పలికారు. గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు తమ భూములను ఇచ్చిన దాతలను హీరో అభినందించారు. అనంతరం గిరిజన విద్యార్థులకు నోటు పుస్తకాలు, యూనిఫాంలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో టామ్నే ప్రణీత, సర్పంచ్ గాజర్ల గంగమణి, ఎంఈవో నేత గోపాల్, ఈవోపీఆర్డీ శ్రీలత, ఎంపీటీసీ మల్లేశ్‌రెడ్డి, ఉప సర్పంచ్ కమలాకర్‌గౌడ్, నాయకులు రాజేశం, రాజనర్సయ్య, రాజు,గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ సభ్యులు పిట్ల శ్రీనివాస్, శశిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అదృష్టంగా భావిస్తున్నా

సామాజిక కార్యక్రమాలకు ఎప్పుడూ ముందుంటా. అందువల్లే గ్రామీణ్ సపోర్ట్ ఫౌండేషన్ వారి పిలుపు మేరకు ఇక్కడ వచ్చా. ఇక్కడి ప్రజల ఆప్యాయత, ఆదరణ ఎప్పటికీ మర్చిపోలేను. ఇక్కడి లోకేషన్స్ చాలా బాగున్నాయి. అవకాశం ఉంటే నా సినిమా షూటింగ్ ఇక్కడ చేసేందుకు ప్రయత్నిస్తా.

- సినీహీరో ప్రిన్స్

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ

- చెన్నూర్‌లో జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్
- అత్యంత ప్రతిభ ప్రదర్శించిన దేవులవాడ విద్యార్థులు


పతకాలు సాధించిన విద్యార్థులు

కోటపల్లి(చెన్నూర్): మంచిర్యాల, కుమురంభీం జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ చాంపియన్‌షిప్–2018 పోటీలు బుధవారం చెన్నూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగాయి. ఇందులో కోటపల్లి మండలం దేవులవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి పతకాలను సాధించారు. రెండు జిల్లాల నుంచి 500మంది క్రీడాకారులు పాల్గొనగా 10, 12, 14 సంవత్సరాల బాలబాలికలకు పోటీలు నిర్వహించారు.

14 సంవత్సరాల బాల,బాలికల విభాగం....

ఈర్ల రాజశేఖర్ 800, 400 మీటర్ల పరుగుపందెంలో ప్రథమస్థానంలో నిలిచి బంగారు పతకం సాధించాడు. గంట వెంకటేశ్ 100 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించగా, ఎండీ హైమద్ హైజంప్‌లో వెండి పతకం సాధించాడు. నస్పూరి సతీశ్ లాంగ్ జంప్‌లో కాంస్య పతకం సాధించాడు.

12 సంవత్సరాల బాల, బాలికల విభాగంలో..

ఉడుత శ్రీకాంత్ లాంగ్ జంప్ విభాగంలో 8 మీటర్లు వెండి పతాకం, 300 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ బహుమతి సాధించాడు. లాంగ్‌జంప్ విభాగంలో సాగర్ గోల్డ్ మెడల్ సాధించగా, హైజంప్‌లో సంతోశ్ కాంస్య పతకం సాధించాడు. 300 మీటర్ల పరుగుపందెంలో తృతీయ స్థానంలో శేషి నిలిచాడు. సతీశ్ లాంగ్‌జంప్ విభాగంలో తృతీయ స్థానం, సాయి వినయ్ 600 మీటర్ల పరుగుపందెంలో తృతీయస్థానంలో నిలిచాడు. సుంకరి రమ్య 600 మీటర్ల పరుగుపందెం విభాగంలో ద్వితీయస్థానంలో నిలిచాడు. రాజారం మహేశ్వరి లాంగ్‌జంప్‌లో తృతీయస్థానం, సంధ్యారాణి 200 మీటర్ల విభాగంలో తృతీయస్థానం సాధించారు.

10 సంవత్సరాల విభాగంలో..

మాదవి 60 మీటర్ల పరుగుపందెంలో తృతీయ స్థానం, స్పందన 200 మీటర్ల పరుగుపందెంలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు ఈనెల 7, 8, 9 గచ్చిబౌలి స్టేడియం హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని హెచ్‌ఎం బాపు, పీఈటీ మల్లేష్ తెలిపారు.

జాతీయస్థాయి పోటీలకు తెలంగాణ జట్టు



ఎంపికైన క్రీడాకారులు

ఆదిలాబాద్‌స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుంచి గురువారం జాతీయస్థాయి రోప్‌స్కిప్పింగ్ పోటీల్లో పాల్గొనేందుకు తెలంగాణ జట్టు బయర్దేరింది. అక్టోబర్ 14,15,16 తేదీలలో నిర్వహించిన రాష్ట్రస్తాయి రోప్‌స్కిప్పింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు జాతీయస్థాయికి ఎంపికయ్యారు. ఒరిస్సాలోని భువనేశ్వర్‌లో ఈనెల 6 నుంచి 9వరకు జరుగనున్న 63వ జాతీయస్థాయి అండర్14 రోప్‌స్కిప్పింగ్ పోటీల్లో పాల్గొంటారు. బాయ్స్ జట్టులో నిఖిల్, లకన్, వైభవ్(ఆదిలాబాద్), రిషిక్, ఇశాంత్(కరీంనగర్), బాలికలు అంజలి, బి.సాక్షి, ఎం.సాక్షి(ఆదిలాబాద్), ఏ.అక్షిత(రంగారెడ్డి), లక్ష్మీప్రసన్న (నిజమాబాద్) క్రీడాకారులు ఉన్నారు. బాలుర జట్టు కోచ్‌సాయికుమార్, మేనేజర్ రామకృష్ణ, బాలికల జట్టు కోచ్ జ్యోతి, మేనేజర్ రాష్ట్రపాల్ ఉన్నారు.

6న నుంచి రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా పోటీలు

ఖేల్

శ్రీరాంపూర్(మంచిర్యాల): 4వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సెపక్ తాక్రా పోటీలు ఈ నెల 6, 7 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్‌రెడ్డి, ఒలంపిక్ అసోసియేషన్ నాయకులు ఆర్.నారాయణరెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, సింగరేణి స్పోర్ట్స్ సూపర్‌వైజర్ సీహెచ్ అశోక్, క్రీడాకారులు గోపాల్, సాంబయ్య, రాజేశ్వర్‌రావు తెలిపారు. పోటీలకు తెలంగాణలోని 10 పాత జిల్లాల పరిధిలోని జట్ల క్రీడాకారుల హాజరుకానున్నట్లు వారు తెలిపారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు కెరళ రాష్ట్రంలోని కోచిక్కోడ్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా పెద్దపల్లి ఎంపీ బాల్క సుమన్, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, ఎమ్మెల్యే ఎన్.దివాకర్‌రావు, గ్రంథాలయ చైర్మన్ ఆర్ ప్రవీణ్, సెపక్‌తాక్రా అసోసియేషన్ అధ్యక్షుడు రాథోడ్‌రమే శ్, శ్రీరాంపూర్ జీఎం ఎస్‌డీఎం సుభా ని, టీబీజీకేఎస్ అధ్యక్షుడు బి.వెంకట్రావు, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, పెటా అధ్యక్షుడు మీనారెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.





"అంగన్‌వాడీ సెంటర్లు అనుకున్న లక్ష్యాన్ని అందించడం లేదు. కేవలం చిన్న పిల్లలను రెండు మూడు గంటలు కూర్చోబెట్టి పంపించే కేంద్రాలుగా మారిపోయాయి. అసలు తొలి సంరక్షణ విద్య చాలా సెంటర్లలో కొనసాగడం లేదు. కేవలం ఆహారం పెట్టేసి ఇళ్లకు పంపుతున్నారు."

అంగన్‌వాడీలా!

కనీస సౌకర్యాలు లేని అంగన్‌వాడీ సెంటర్లు.. సిబ్బంది కొరతతో ఇబ్బందులు

సిరిసిల్ల నుంచి ఆసరి మహేశ్:

గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణతోపాటు చిన్న పిల్లల్లో పౌష్టికాహారలోపాన్ని నిర్మూలించడం, ప్రీప్రైమరీ విద్యను అందించడం కోసం ఏర్పాటైన అంగన్‌వాడీ సెంటర్లు.. కేవలం అరకొర ఆహార పంపిణీ చేపట్టి చేతులు దులుపుకొనే కేంద్రాలుగా మారిపోతున్నాయి. రాష్ట్రంలోని అంగన్‌వాడీ సెంటర్లు ప్రీస్కూల్ విధానంలో నడవాలని, ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలకు, లబ్ధిదారులకు అందించే సేవలకు సంబంధించిన టైంటేబుల్‌ను మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారులు విడుదల చేశారు. కానీ అది ఎక్కడా అమలు కావడం లేదు. కేవలం నివేదికలు పైఅధికారులకు పంపడం, అంతా సవ్యంగా జరుగుతోందని వాళ్లు మిన్నకుండడం జరిగిపోతోంది.

కనీస సౌకర్యాలేవీ?

అంగన్‌వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు సుముఖంగానే ఉన్నారు. కానీ ఆ కేంద్రాల్లో కనీస వసతులైన తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, గదుల సౌకర్యాల లేమి ఉంది. టైం టేబుల్‌లో పిల్లలు నిద్రించేందుకు సమయాన్ని కేటాయించిన అధికారులు అందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడం మరో కారణం. రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో ఆయాలు, టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేంద్రాల పనితీరును పర్యవేక్షణ చేసే అధికారుల పోస్టులూ ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యాలు నెరవేరడం లేదు. ప్రభుత్వ పథకాల ప్రచారం, సభలు, సమావేశాలకు అంగన్‌వాడీ కార్యకర్తలను, టీచర్లను వినియోగించడం కూడా సెంటర్ల నిర్వహణకు ఇబ్బందిగా మారింది.



చిన్న పిల్లలకూ దొడ్డు బియ్యమేనా?

వసతి గృహాల్లో, పాఠశాలల్లో సన్నబియ్యం భోజనం అందిస్తూ, చిన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు దొడ్డు బియ్యంతో కూడిన ఆహారం అందించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. ఇక గుడ్డు విషయంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. గుత్తేదారులు పౌల్ట్రీలో మిగిలిపోయిన చిన్నసైజు గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారం ఏళ్లుగా నడుస్తున్నా అధికారుల నుంచి స్పందన లేదు.



సాగుచేద్దామా.. సేంద్రియ పత్తి!

ఆదిలాబాద్ జిల్లా నుంచి మహమ్మద్ అక్బర్ ఖాన్:

ఆర్గానిక్ పత్తికి మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో దిగుబడి పెరిగేందుకు కొత్త కొత్త వంగడాలు వస్తున్నాయి. రోగాలను తట్టుకొనే విత్తనాలు తయారు చేస్తున్నారు. వాటికి కావాల్సిన పురుగుల మందులు సైతం కంపెనీలు తయారు చేస్తున్నాయి. దానికి తోడు రసాయన ఎరువులు విరివిగా వాడుతున్నారు. అయినా సరైన దిగుబడి రావడం లేదు. భూమిలో సారంలేక, కొత్త వంగడాలతో పురుగులు ఆశించి పంటలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. ఇక వాతావరణం అనుకూలించక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కానీ చేతన ఆర్గానిక్ ఎన్‌జీఓ ద్వారా ఆర్గానిక్ (సేంద్రియ పద్ధతి)లో సాగు చేయడంలో అధిక దిగుబడి సాధించడమే కాకుండా సాధారణ పంటల కంటే ఎక్కువ ధర పలుకుతోంది. విదేశాల నుంచి వచ్చి పంటలు కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారంటే దీనికి ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు.

ఇప్పటికే 200 గ్రామాల రైతులు సాగు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఏజెన్సీ పరిధి సిర్పూర్(యు), ఉట్నూర్, నార్నూర్, ఆసిఫాబాద్, కెరమెరి, జైనూర్ మండలాల్లో సుమారు 200 గ్రామాల రైతులు 230 సంఘాలుగా ఏర్పడి ఐదు వేల ఎకరాల్లో ఆర్గానిక్ పద్ధతిలో పత్తి పంటను సాగు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 20 వేల క్వింటాళ్ల దిగుబడి సాధించారు. సాధారణ పద్ధతిలో సాగుచేసే పత్తితో పోల్చితే ఆర్గానిక్ పద్ధతిలో వచ్చిన దిగుబడికి మంచి ధర లభిస్తోంది. క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.400 వరకు అధికంగా వస్తోంది. ఈ పద్ధతిని 2009 సంవత్సరం నుంచి అమలు చేస్తున్నారు.

ఇదీ ఆర్గానిక్ విధానం..

ఆర్గానిక్ పద్ధతిలో సాగుచేసే రైతులు భూమిలో రసాయనిక ఎరువులకు బదులు పశువుల పేడను వాడతారు. పురుగుల మందులు కాకుండా వేప కషాయం, ఆవు మూత్రం, ఆవుపేడ, వేపనూనె, మిరపకాయ- వెల్లుల్లితో చేసిన మిశ్రమం పంటలకు ఉపయోగిస్తున్నారు. చేతన ఆర్గానిక్ సంస్థ నిర్వాహకులు దగ్గరుండి పర్యవేక్షిస్తూ రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

విదేశాలకు ఎగుమతి

గిరిజనులు పండించిన ఆర్గానిక్ పత్తిని విక్రయించడానికి మార్కెట్‌కు తీసుకుపోనక్కర్లేదు. ఈ పత్తి విదేశాలకు ఎగుమతి అవుతోంది. జర్మనీకి చెందిన డెబెల్లా అనే సంస్థ ఈ పత్తిని కొనుగోలు చేస్తోంది. అక్కడి నుంచి బ్రెజిల్, ఇంగ్లాండ్, స్వీడన్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఆయా దేశాల ప్రతినిధులు బెంగళూరులోని చేతన ఆర్గానిక్ సంస్థ కార్యాలయంలో సంప్రదించి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా విదేశీ కంపెనీ అయిన డెబెల్లా.. అనేక సేవా కార్యక్రమాలు చేపడుతోంది. ఈ కంపెనీ 2009లో ఏజెన్సీలోని సుమారు 50 గ్రామాలను దత్తత తీసుకుంది. మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు జీవనోపాధికి సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతోంది. ఇందులో భాగంగానే నార్నూర్ మండలం మహాగామ్ గ్రామంలో 50 మరుగుదొడ్లు నిర్మించడంతోపాటు విద్యార్థులు కూర్చోవడానికి 350 బెంచీలు, సైకిళ్లను పంపిణీ చేసింది.

పర్యటించిన స్వీడన్ దేశస్తులు



స్వీడన్ దేశానికి చెందిన క్లాత్ బ్రాండ్ కంపెనీ నిర్వాహకులు అలెగ్జాండర్, లార్స్‌గున్నార్ గత డిసెంబర్ 13, 14 తేదీల్లో ఏజెన్సీ గ్రామాల్లో పర్యటించారు. గిరిజనులు సాగుచేస్తున్న పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రైతు సంఘాలతో సమావేశమై వారి జీవన విధానం, పంటలు పండించే తీరు, సంస్థ ద్వారా అందుతున్న సహాయ సహకారాలపై ఆరా తీశారు. జైనూర్ మండలంలోని ఉషేగాం, రాగాపూర్, నార్నూర్ మండలంలోని పిప్రి, మహాగాం గ్రామాలను సందర్శించి తమ సంస్థ ద్వారా చేపట్టిన సామాజిక కార్యక్రమాలను పర్యవేక్షించారు.

క్రీడల వల్లే ఉద్యోగం



క్రీడలపై చిన్ననాటి నుంచి ఆసక్తితో ప్రతీరోజు ప్రాక్టీస్ చేసేవాడిని. హ్యామర్‌త్రోలో పలుమార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. క్రీడల్లో ప్రతిభను చాటినందుకు స్పోర్ట్స్ కోటా కింద నాకు రైల్వేలో ఉద్యోగం కూడా వచ్చింది. ప్రస్తుతం సికింద్రాబాద్ స్టేషన్‌లో ఛీఫ్ బుకింగ్ క్లర్క్‌గా పనిచేస్తున్నా. ఈ రోజు హ్యామర్‌త్రోలో 45 వయసు విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించడం ఆనందంగా ఉంది. గత మూడేళ్లుగా వరుసగా బహుమతులు సాధిస్తున్నా.

- దేవేందర్ సింగ్, హైదరాబాద్

అదృష్టంగా భావిస్తున్నా..



వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతీ ఏటా ఆడుతున్నా. రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడడం అదృష్టంగా భావిస్తున్నా. లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగులో 55 వయసు విభాగంలో పోటీలో తలపడుతున్నాను. గతేడాది హర్డిల్స్‌లో లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించాను. నేను రైల్వేస్‌లో సీబీసీగా పనిచేస్తున్నా.

- సంతానం, రైల్వే ఉద్యోగి, సికింద్రాబాద్

95 ఏళ్ల వయసులోనూ..



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. 95 ఏళ్ల వయసులోనూ పోటీల్లో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉంది. ప్రతీరోజూ క్రమం తప్పకుండా వాకింగ్, రన్నింగ్ చేస్తూ ఉంటా. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ పాల్గొన్నాను. ఈ రోజు 95 వయసు విభాగం 5 కిలోమీటర్ల వాక్‌లో నాకు గోల్డ్ మెడల్ రావడం సంతోషంగా ఉంది.

- కత్తెరశాల కొమురయ్య, ఖిల్లా వరంగల్

అవార్డు లభించింది



పోటీలను నిరంతరం నిర్వహిస్తేనే పోటీతత్వం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సీనియర్ క్రీడాకారులను ప్రోత్సాహించాలి. నేను వెటరన్స్ రాష్ట్రస్థాయి పోటీల్లోనే కాక జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఇప్పటివరకు 10 గోల్డ్‌మెడల్స్ సాధించా. స్వాత్రంత్య ఉద్యమకారుడిగా, క్రీడాకారుడిగా నన్ను గుర్తించిన కేంద్రం అవార్డును కూడా అందచేసింది.

- బి.శ్రీనివాస్‌రెడ్డి, వరంగల్, రాష్ట్రపతి సన్మాన గ్రహీత

అథ్లెటిక్స్ సంబరం



క్రీడాకారుడికి మెడల్‌ను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

- **అట్టహాసంగా రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు**
- **ప్రారంభించిన విప్ ఓదెలు, అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి**
- **తరలివచ్చిన క్రీడాకారులు, అభిమానులు**

రామకృష్ణాపూర్(చెన్నూర్): రామకృష్ణాపూర్‌లో క్రీడా సంబరం అంబరాన్నంటింది. రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండ్రోజుల పాటు జరిగే ఈ పోటీలకు తెలంగాణ నుంచి అన్ని జిల్లాల క్రీడాకారులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ జిల్లాల జట్లు గౌరవ వందనాన్ని సమర్పించాయి. క్రీడాకారుల మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకుంది. స్వాగత తోరణాలు, క్రీడా పతాకాలతో ఠాగూర్ స్టేడియం కళకళలాడింది. వివిధ జిల్లాల కెప్టెన్‌లచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం పోటీలను ప్రారంభించారు.

ఉత్సాహంగా మొదటి రోజు..

రెండు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ పోటీల్లో మొదటి రోజు జరిగిన ఈవెంట్స్ ఉత్సాహంగా సాగాయి. 40 నుంచి 95 వయస్సు విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజు పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా 5 కిలోమీటర్ల వాక్, 10 కిలోమీటర్ల వాక్, డిస్కస్ త్రో, 800 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్ అంశాల్లో పోటీలు జరిగాయి. రెండోరోజు శుక్రవారం షాట్‌పుట్, 200 మీటర్ల పరుగు, 400 మీటర్లు, 400 మీటర్ల రిలే, జావలీన్‌త్రో, హైజంప్, ట్రిపుల్ జంప్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు.

దేశ గౌరవాన్ని కాపాడేది క్రీడలే

దేశ గౌరవాన్ని కాపాడేది క్రీడలేనని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు అన్నారు. మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న వెటరన్ అథ్లెటిక్ పోటీలకు విప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసిన ఠాగూర్ స్టేడియం రాష్ట్రస్థాయి పోటీలకు ఆతిథ్యమివ్వడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తున్న వెటరన్స్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ సతీశ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల పెంపొందుతాయని ఇవి రెండూ ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. డీఎస్పీ(సీఐడీ) రవికుమార్ మాట్లాడుతూ క్రీడల్లో రాజకీయాలతో ఎంతోమంది ప్రతిభగల క్రీడాకారులకు అవకాశాలు రాక ఎదగలేకపోతున్నారన్నారు. వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ గ్రూపులుగా చీలడంతో క్రీడాకారులు నష్టపోతున్నారని, గ్రూపులు వీడి వెటరన్ అథ్లెటిక్ క్రీడలకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వెట రన్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బెల్లంపల్లి ఏసీపీ బాలుజాదవ్, మంచిర్యాల ఏసీపీ గౌస్‌బాబా,జెడ్పీటీసీ కంభగోని సుదర్శన్‌గౌడ్, సర్పంచ్ జాడిశ్రీనివాస్, మందమర్రి సీఐ రాంచందర్‌రావు, డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, పీఈటీల సంఘం అధ్యక్షుడు మీనారెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రఘునాథ్, నాయకులు, క్రీడాసంఘాల బాధ్యులు, సమ్మయ్య, నర్సింగరావు, మేడిపెల్లి సంపత్, ప్రభాకర్, శ్రీరాములు, సురేందర్ రావు, పీఈటీలు శ్రీనివాస్, నాగులు పాల్గొన్నారు.


ఐదుసార్లు గోల్డ్‌మెడల్ సాధించా



ఇప్పటివరకు రాష్ట్రస్థాయి పోటీలతో పాటు జాతీయ స్థాయి వెటరన్ అథ్లెటిక్స్‌లో చాలాసార్లు పాల్గొన్నా. 70 ఏళ్లపైబడి వయసు విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగుతో పాటు హర్డిల్స్‌లో పాల్గొంటూ విజయాలు సాధిస్తున్నాను. ఇప్పటికి ఐదు సార్లు గోల్డ్‌మెడల్, మూడు సిల్వర్ మెడల్స్ సాధించా.

- కె.థెరిస్సా, వరంగల్, రిటైర్డ్ నర్సింగ్ సూపరింటెండెంట్

ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి



క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. ముఖ్యంగా స్టేడియంలను ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా సామగ్రిని అందించి ప్రోత్సాహిస్తే మరింతగా రాణించగల్గుతాం. నా వయసు 80 సంవత్సరాలు. అనునిత్యం క్రీడల్లో పాల్గొంటున్నందు వల్లే ఆరోగ్యంగా ఉంటున్నా. నాకు డిస్కస్‌త్రో ఈవెంట్‌లో ఇప్పటివరకు 8 గోల్ట్‌మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ వచ్చాయి.

- సూర్యనారాయణ, సంగారెడ్డి, రిటైర్డ్ బీహెచ్‌ఈఎల్ ఉద్యోగి

ఏర్పాట్లు బాగాలేవు..



వెటరన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉన్నప్పటికీ నిర్వాహకులు ఏర్పాట్లు సరిగా చేయలేదు. మాకు వసతి కల్పించిన పాఠశాలలో టాయిలెట్స్ లేవు. నీటి సౌకర్యం కూడా సరిగా లేక పోవడంతో స్నానాలకు ఇబ్బందిపడ్డాం. వెటరన్స్ పోటీల్లో 65 వయసు విభాగంలో 100 మీటర్లు, 200, 400 మీటర్ల పరుగులో ఇప్పటివరకు 70 గోల్ట్‌మెడల్స్, 50 సిల్వర్, 30 బ్రాంజి మెడల్స్ సాధించా. ఇన్ని మెడల్స్ అందుకున్న ఏకైక మహిళగా నాకు గుర్తింపు రావడం గర్వంగా ఉంది.

- టి. రామానుజమ్మ, సిరిసిల్ల రాజన్న జిల్లా



ప్రతిజ్ఞ చేస్తున్న ఆయా జిల్లాల కెప్టెన్లు



పరుగు పందెంలో పాల్గొన్న క్రీడాకారులు







క్రమంగా బరు

నేను ఐదు నెలలుగా జి
వస్తున్నాను. బరువు కా
ఉండడంతో వ్యాయామ
వైద్యులు సూచించారు.
ర్శిని స్టేడియంలో మహి
సాయంత్రం స్పెషల్ బ
న్నట్లు తెలియడంతో అ
న్నాను. నిత్యం జిమ్ చే
క్రమంగా తగ్గుతున్నాను

ఫిట్‌నెస్

చలాకీ మగువ

- మహిళల్లో పెరుగుతున్న ఆరోగ్య స్పృహ
- జిమ్‌లో అతివల కసరత్తులు
- 'ఇందిరా ప్రియదర్శిని'లో మహిళలకు స్పెషల్ బ్యాచ్



ఎదులాపురం(ఆదిలాబాద్): ఆకాశంలో సగమై.. అన్నిరంగాల్లో దూసుకెళ్తున్న మహిళలు.. ఆరోగ్య రక్షణలోనూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. మొన్నటి వరకు మైదానాల్లో నడకకు ప్రాధాన్యమిచ్చిన స్త్రీలు.. ఇటీవల కాలంలో జిమ్‌ల బాటపడుతున్నారు. ఒకప్పుడు జిమ్ అంటే మగ వాళ్ల కోసమే అని భావించేవారు. ముఖ్యంగా చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇది మరింత ఎక్కువగా ఉండేది. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంట్లో పనులన్నీ చేసే మహిళలు ఎలాంటి వ్యాయామం అవసరం లేదనే భావన నుంచి బయటపడుతున్నారు. వ్యాయామానికి, మానసిక ప్రశాంతతకు జిమ్ బాట పడుతున్నారు.



జిమ్‌లో కసరత్తు చేస్తున్న మహిళలు

మహిళలకు స్పెషల్ బ్యాచ్..

ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గల జిమ్‌లో సాధారణంగా ఎక్కువ మంది యువకులే వస్తారు. కానీ ఆరు నెలలుగా సాయంత్రం మహిళల కోసం అదే జిమ్‌లో ప్రత్యేకంగా ఒక బ్యాచ్ నిర్వహిస్తున్నారు. దీంతో మహిళలు జిమ్‌లో చేరుతున్నారు. ప్రస్తుతం సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు కొనసాగుతున్న ఈ బ్యాచ్‌లో 20కి పైగా మంది మహిళలు ఉన్నారు. త్వరలో మరో బ్యాచ్‌ను ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు జిమ్ నిర్వాహకులు.







ఆరోగ్యమే మహాభాగ్యం..



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. ఆరోగ్యం బాగుంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అర్థం. పురుషులకైనా.. మహిళలకైనా.. ఇదే వర్తిస్తుంది. అందుకే పురుషులతో సమానంగా మహిళలు కూడా ఆరోగ్య పరిరక్షణకు నడుం బిగిస్తున్నారు. నడకతో ప్రారంభమైన ఆరోగ్య స్పృహ మహిళలను జిమ్ వైపు నడిపిస్తోంది. 30 ఏళ్లు దాటితే చాలు ఉబకాయం, అతి బరువు, బీపీ, షుగర్, కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పులు, స్పాండిలైటీస్ వంటివి వస్తుండడం ఈరోజుల్లో సాధారణంగా మారింది. వీటి నుంచి విముక్తి పొందడానికి చికిత్సలు తీసుకుంటూనే వైద్యుల సలహాలు, సూచనల మేరకు మహిళలు వ్యాయామం వైపు మళ్లుతున్నారు. జిమ్‌కు వెళ్లిన వారిలో చాలా మంది తాము బరువు తగ్గామని, ఎంతో చలాకీగా ఉండగలుగుతున్నామని చెప్తున్నారు.

అందుబాటులో అధునాతన పరికరాలు..

పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆడవాళ్ల కోసం సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు ప్రత్యేకంగా ఒక బ్యాచ్‌ని కేటాయించారు. ప్రస్తుతం ఆడవాళ్లకు ఎటువంటి ఎంట్రీ ఫీజు తీసుకోవడం లేదు. నెలకు రూ. 500 ఫీజు తీసుకుంటూ శిక్షకుడి ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ జిమ్‌లో మెట్రో నగరాల్లోని ప్రైవేట్ జిమ్‌లకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వాకింగ్ కోసం ట్రెడ్‌మిల్, కొవ్వు కరిగించడానికి వైబ్రేటర్, కాళ్లు, చేతుల వ్యాయామం కోసం సైక్లింగ్, థైస్ మిషన్లతో పాటు కెట్లీ బాల్స్, షోల్డర్లకు, ల్యాడ్స్ మిషన్లు, డంబుల్స్, వేయిట్ లిఫ్టింగ్, ఇతరాత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయి.



...వు తగ్గుతున్నా..



...మ్‌కు రెగ్యులర్‌గా ...స్త ఎక్కువగా ...ం చేయాలని ... ఇందిరా ప్రియద...ళల కోసం ...్యాచ్ రన్ చేస్తు...డ్మిషన్ తీసుకు...యడంతో బరువు ... చాలా సంతోషంగా ఉంది.

- హర్షిత, శాంతినగర్, ఆదిలాబాద్

బద్ధకం పోయింది..



మొదట్లో జిమ్‌కు వెళ్లడం కొంత బద్ధకంగా అనిపించేది. నెల రోజుల తర్వాత అలవాటైంది. ఇప్పుడు ఎంతో హుషారుగా అన్పిస్తోంది. ట్రైనర్ సూచనల మేరకు క్రమ పద్ధతిలో కసరత్తులు చేయడంతో గతంలో కంటే ఉల్లాసంగా అనిపిస్తోంది.

- విజయ, టీచర్స్‌కాలనీ, ఆదిలాబాద్

నాలుగు నెలలుగా జిమ్ చేస్తున్నా..



ప్రతీరోజు జిమ్ చేయాలని ఉన్నప్పటికీ పట్టణంలో మహిళలకు ప్రత్యేకంగా జిమ్ లేకపోవడం ఇబ్బందిగా ఉండేది. కానీ ప్రస్తుతం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళల కోసం సాయంత్రం పూట స్పెషల్ బ్యాచ్ నడపడం బాగుంది. గత నాలుగు నెలలుగా ప్రతిరోజు జిమ్ చేస్తున్నాను.

- పార్వతి, హౌజింగ్‌బోర్డ్, ఆదిలాబాద్

స్పందన బాగుంది..



జిమ్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా బ్యాచ్ సాధ్యమవుతుందో లేదో.. అనుకున్నాం. కానీ మహిళల నుంచి మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం ఒక బ్యాచ్ మాత్రమే నడుపుతున్నాం. మరింత మంది అడ్మీషన్లు కావాలని అడుగుతున్నారు. త్వరలోనే మరో బ్యాంచ్ ప్రారంభించే ఆలోచనలో ఉన్నాం.

- ఎన్.రమేశ్, జిమ్ ట్రైనర్



న్యూస్ బాక్స్

నేడు సింగరేణి ప్రభావిత గ్రామాల్లో గ్రామసభలు

తాండూర్(బెల్లంపల్లి): మండల పరిధిలోని సింగరేణి ప్రభావిత గ్రామాల్లో శుక్రవారం గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో భాస్కర్ తెలిపారు. మండలంలోని అబ్బాపూర్, మాదారం 3 ఇంక్‌లైన్ గ్రామాల్లో నిర్వహించనున్న గ్రామసభలకు ప్రజలకు పెద్దఎత్తున హాజరై స్థానికంగా ఉన్న సమస్యలను, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామ సభల్లో ప్రణాళికలు తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

4కే వీడియో కెమెరా వర్క్‌షాప్



వర్క్‌షాప్‌ద్వారా శిక్షణ ఇస్తున్న నిపుణులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): మంచిర్యాల జిల్లా ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్లు, మిక్సింగ్ యూనిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పానాసోనిక్ కంపెనీ సహకారంతో 4కే డిజిటల్ కెమెరాపై గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వీ.ఫంక్షన్ హాల్‌లో వర్క్‌షాప్ ఏర్పాటు చేశారు. వర్క్‌షాప్‌లో మంచిర్యాల, కొమురంభీం జిల్లాల నుంచి దాదాపు 200 మంది పాల్గొన్నారు. 4కె వీడియో కెమెరా టెక్నికల్ ట్రైనర్ వాసీమ్ ఆధ్వర్యంలో కెమెరా పనితీరుపై అవగాహన కల్పించారు. 30 షీట్ల కరిష్మా ఆల్బమ్ తక్కువ సమయంలో ఎలా తయారు చేయాలనే అంశంపై శిక్షణ ఇచ్చారు. సంస్థ ప్రతినిధులు శంకర్‌పటేల్, మునావర్, ప్రొఫెషనల్ ఫోటో, వీడియో గ్రాఫర్లు, వీడియో మిక్సింగ్ యూనిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కనకయ్య గౌడ్, కార్యదర్శి రాజేశ్, కోశాధికారి మహావీర్ రాము, పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీపతి రవి, రాజబాబు, కోశాధికారి తిరుపతి పాల్గొన్నారు.

డీఎల్‌ఎడ్ అభ్యర్థులు డైట్‌లో సంప్రదించాలి

మంచిర్యాలఅర్బన్: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ ద్వారా అన్ ట్రెయిన్డ్ ఉపాధ్యాయులకు దూర విద్య ద్వారా అందిస్తున్న డీఎల్‌ఎడ్ కోర్సులో 2017–19 సంవత్సరానికి ప్రవేశాలు పొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అభ్యర్థులు ఆదిలాబాద్ డైట్‌లో సంప్రదించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవికాంత్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5నుంచి డైట్‌లో అందుబాటులో ఉంచుతున్న పట్టికలలో తమపేర్లను, అధ్యయన కేంద్రాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈవివరాలన్నీ డైట్ వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ జీవోవీటిడీఐఈటీఏడీఎల్‌సీ. డబ్ల్యూఈఈకేఎల్‌వై.కామ్ వెబ్‌సైట్ లో చూసుకుని పేర్లు లేనివారు ఆదిలాబాద్ డైట్‌లో సంప్రదించాలని సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే 9949993719 నంబరులో సంప్రదించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి సూచించారు.

ఎడతెగని లీకేజీలు

- నీటిసరఫరాలో తరచూ అంతరాయం
- ఇబ్బందుల్లో కార్మిక కుటుంబాలు

సింగరేణి క్వార్టర్లకు నీటి సరఫరా చేస్తున్న పైపులైన్లు ఎప్పటికప్పుడు లీకేజీ అవుతున్నాయి. పైపుల లీకేజీ సమస్యగా మారి, ఏళ్లు గడుస్తున్నా శాశ్వత పరిష్కారానికి నోచుకోవడం లేదు. పర్యవసానంగా నీటి సరఫరాలో తరచూ అంతరాయం కలుగుతోంది.



మురికినీటి కాలువలో ఉన్న పైపులైన్



లీకేజీ అవుతున్న పైపులైన్

బెల్లంపల్లి: పట్టణంలో నాలుగువేలకు పైబడి సింగరేణి క్వార్టర్లు ఉన్నాయి.ఒక్కో క్వార్టర్‌కు ఒక్కో నీటి కనెక్షన్ ఉండగా వీటికి అదనంగా ప్రైవేట్ వ్యక్తులకు కూడా సింగరేణి నీటి కనెక్షన్‌లు ఇచ్చింది. వీటిని కలుపుకుంటే దాదాపు ఐదువేలకు పైబడి నీటి కనెక్షన్‌లు ఉన్నాయి. వీటన్నింటికీ సింగరేణి కంపెనీ నీటి సరఫరా చేస్తోంది. మంచిర్యాల శివారు సీతారాంపల్లె ఇంటెక్ వెల్ నుంచి గోదావరి జలాలు, శాంతిఖని భూగర్భగని నుంచి రా వాటర్‌ను శుద్ధి చేసి క్వార్టర్లకు, కనెక్షన్ తీసుకున్న ప్రైవేట్ ఇళ్లకు నీటి సరఫరా చేస్తున్నారు. అంతర్గత,బహిర్గత పైపులైన్ల ద్వారానే నీటిసరఫరా జరుగుతోంది. సీతారాంపల్లె ఇంటెక్‌వెల్ నుంచి మందమర్రిలో ఉన్న ఫిల్టర్‌బెడ్‌కు గోదావరి జలాలు సరఫరా అవుతాయి. అక్కడి నుంచి బెల్లంపల్లిలోని శాంతిఖని ఫిల్టర్‌బెడ్‌కు సరఫరా చేసి రాంమందిర్ ఫిల్టర్‌బెడ్‌కు పైపులైన్ల ద్వారా చేరవేసి క్వార్టర్లకు అందిస్తున్నారు. అయితే అడుగడుగునా పైపులకు లీకేజీలు ఉండడంతో నీటి సరఫరాలో అవంతరాలు ఏర్పడుతున్నా యి.

కాలంచెల్లిన పైపులు

పైపుల లీకేజీతో నీటి సరఫరా ఎప్పటికప్పుడు సవాల్‌గా మారుతోంది. మందమర్రి నుంచి శాంతిఖని ఫిల్టర్ బెడ్ వరకు ,అక్కడి నుంచి రాందమందిర్ ఫిల్టర్, ఆ తర్వాత కాలనీలకు నీటిని చేరవేసే పైపులు ఎప్పటికప్పుడు ఏదో ఓ చోట లీకేజీ అవుతున్నాయి. అంతర్గత పైపులు చాలామట్టుకు పాత బడటంతో తరచూ మరమ్మతులకు వస్తున్నాయి. మరోవైపు కొందరు అక్రమంగా కనెక్షన్ తీసుకుంటున్న సంఘటనలు కూడా ఉన్నాయి. రోడ్డు, ఇతర పనుల కోసం మట్టితవ్వకాలు చేపడుతుండటంతో నీటి సరఫరా చేస్తున్న పైపులు పగిలి ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రత్యామ్నాయంగా పైపులైన్ ఏర్పాటు చేసినా పైపుల లీకేజీ సింగరేణి సివిల్ విభా గం అధికారులకు తలనొప్పిగా మారుతోంది. లీకేజీలను సరి చేయడానికి తీవ్రంగా సతమతమవుతున్నారు.

కార్మికులకు అన్యాయం చేయడం సరికాదు

కాసిపేట(బెల్లంపల్లి): ప్రభుత్వ అండతో ఎన్నికలు జరగకుండా ఆపుతూ కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం చేయడం సరికాదని ఓరియంట్ సిమెంట్ ఆల్ కాంట్రాక్టర్స్ మల్టీపుల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అన్నం కుమార్ అన్నారు. గురువారం మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపనీ ఎదుట కార్మికులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరేళ్లక్రితం కాంట్రాక్టు కార్మికుల ఎన్నికల్లో గెలుపొందిన ప్రస్తుత ఎమ్మెల్సీ రాములునాయక్ కార్మికులకు చేసిందేమి లేదన్నారు. ప్రభుత్వ అండతో కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. కంపనీలో విధులు నిర్వహిస్తూ నలుగురు కార్మికులు మృతిచెందినా ఆయన రాలేదన్నారు. సత్వరమే ఎన్నికలు నిర్వహించేలా చేసి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



కార్మికులతో కలిసి మాట్లాడుతున్న కుమార్

వృద్ధాశ్రమంలో అన్నదానం

శ్రీరాంపూర్(మంచిర్యాల): సీసీసీలోని శ్రీసాయి అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు గురువారం పంచాయతీ ఉద్యోగి శ్రీపతి సతీశ్–సుమలత దంపతులు అన్నదానం చేశారు. సతీశ్ తల్లి రాజమ్మ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగపూర్ గ్రామ పంచాయతీ కారోబార్ నారాయణ, సతీశ్ కుటుంబ సభ్యులు ఈశ్వర్, మధుశాలిని, రంజిత్‌కుమార్, జ్యోతి, కమల, వృద్ధాశ్రమం అధ్యక్షుడు జమాల్, సెక్రెటరీ ప్రసాద్, ఆగయ్య పాల్గొన్నారు.



వృద్ధులకు భోజనం పెడుతున్న దంపతులు

‘టీఎన్‌టీయూసీవల్లే కార్మికులకు న్యాయం’

రామకృష్ణాపూర్(చెన్నూర్): టీఎన్‌టీయూసీ పోరాటం ఫలితంగానే రామకృష్ణాపూర్ ఓపెన్‌కాస్టు డాట్ కంపెనీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం జరిగిందని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.సంజయ్‌కుమార్ అన్నారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తమ యూనియన్ కృషి ఫలితంగా 12 గంటల పనిదినాన్ని 8 గంటలకు కుదించేందుకు డాట్ కంపెనీ అధికారులు అంగీకరించారని తెలిపారు. విధి నిర్వహణలో అనారోగ్యం పాలైన కార్మికులకు సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స అందించేందుకు కూడా అంగీకరించినట్లు ఆయన పేర్కొన్నారు. జీతాల పెంపు, ఇతర సమస్యలను త్వరలో పరిష్కరించేందుకు టీఎన్‌టీయూసీ కృషి చేస్తుందన్నారు. సమావేశంలో నాయకులు వెంకటేశ్, వాసాల సాగర్, శేఖర్, శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

అంధత్వం శాపం కాదు

జేసీ సురేందర్‌రావు



కేక్ కట్ చేస్తున్న జేసీ సురేందర్‌రావు

మంచిర్యాలటౌన్: అంధత్వం ఎప్పటికీ శాపం కాదని, దాన్ని జయించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు వారిలో ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసాన్ని నింపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సురేందర్‌రావు అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ బ్రెయిలీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంధ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి విద్యార్థులకు అందించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ అంధుల కోసం జిల్లాలో ఏకైక పాఠశాల ఉందని, ప్రభుత్వ సహకారం లేకుండా స్వచ్ఛంధ సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలకు ప్రభుత్వం తరుపున సౌకర్యాలను తప్పకుండా అందిస్తామన్నారు. అనంతరం మహిళా, శిశు సంక్షేమశాఖ జిల్లా ఆర్గనైజర్ అత్తి సరోజ మాట్లాడుతూ సకలాంగులు, దివ్యాంగులను పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం గతంలో ఇచ్చే రూ.50 వేల నగదు పురస్కారాన్ని రూ.1లక్షకు పెంచిందన్నారు. జిల్లాలో ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్న పలువురు అంధ ఉద్యోగులను జేసీ సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్‌ఖాన్, షీటీం ఎస్సై సుమన, అంధుల పాఠశాల నిర్వాహకులు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన శంభీపూర్ రాజు



కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శంభీపూర్ రాజు

ఎమ్మెల్సీ, టీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శంభీపూర్ రాజు జన్మదినం సందర్భంగా ఆయన గురువారం మంత్రి కేటీఆర్‌ను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. చిత్రంలో ఎంపీ బాల్కసుమన్, శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.

ఇంకెన్నాళ్లకు కమిటీ..?

- పదవుల కోసం ఎదురుచూస్తున్న టీబీజీకేఎస్ శ్రేణులు
- ఎన్నికలు జరిగి మూడు నెలలు గడిచినా నాయకత్వాన్ని ప్రకటించని వైనం
- నియామకం కోసం సీఎం ఇంటెలిజెన్స్, విజిలెన్స్ నివేదికలు తెప్పించుకున్నారని ప్రచారం

రామకృష్ణాపూర్(మంచిర్యాల జిల్లా):

సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు మూడు నెలలు గడిచాయి. ఇంకా టీబీజీకేఎస్ కమిటీని నియమించలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి, టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇటీవల టీబీజీకేఎస్ బాధ్యులను హైదరాబాద్‌కు పిలిపించారు. దీంతో నాయకత్వం ఖరారైనట్టేనని అందరూ భావించారు. కానీ రాష్ట్ర రాజధానిలో పది రోజులు పడిగాపులు కాసిన టీబీజీకేస్ నాయకులను సీఎం కలువలేదు. దీంతో నిరాశతో ఇంటిబాట పట్టారు. గత నెలలో తెలుగు మహాసభల కారణంగా సీఎం కలువలేకపోతున్నారని, సభల అనంతరం కలుస్తారని కొందరు నాయకులు పేర్కొన్నారు.మహాసభలు ముగిసి పదిహేను రోజులు గడిచాయి. కానీ ఇంకా అధినేత నుంచి పిలుపు రావడంలేదు. దీంతో టీబీజీకేఎస్ శ్రేణుల్లో ఒకింత అసహనం కలుగుతోంది.



కమిటీలో కొత్త వారికి అవకాశం...?

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నూతన కమిటీలో కొత్త వారికి స్థానం కల్పించే సూచనలు ఉన్నాయని సీనియర్ నేతలు చెబుతున్నారు. రాష్ట్ర కమిటీలో పెద్దగా మార్పులు ఉండకపోయిన ఏరియా ఉపాధ్యక్ష పదవుల్లో భారీ మార్పులు ఉంటాయని అంటున్నారు. ఎమ్మెల్సీ పదవిలో ఉన్న వెంకట్రావ్ టీఆర్ఎస్‌లో చేరడంతో ఆయనకు యూనియన్ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టారు. ఇతర కీలక నేతలు కెంగర్ల మల్లయ్య, రాజిరెడ్డిలను మార్చే పరిస్థితులు కనిపించడం లేదని తెలుస్తోంది. కీలకమైన వీరిని పక్కన పెడితే ప్రత్యామ్నాయ నేతలెవరూ లేరు. ఈ నేపథ్యంలో రాష్ట్ర కమిటీలోని ప్రధాన నాయకుల్ని గాకుండా ఏరియా ఉపాధ్యక్షులనే మార్చే యోచనలో అధినేత ఉన్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు ముందు చోటు చేసుకున్న పరిణామాలు, నాయకుల మధ్య పొడసూపిన విబేధాల కారణంగా ఏరియా ఉపాధ్యక్షుల ఎంపికను ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నట్లు సమాచారం. ఉపాధ్యక్ష పదవుల్లో కొత్త తరానికి అంటే యువకులకు ప్రాధాన్యత ఇచ్చే సూచనలు ఉన్నాయని అంటున్నారు.

రాజకీయ కారణాలు కూడా..?

మాజీ ఎంపీ జి.వివేక్ తన అనుచర వర్గానికి టీబీజీకేఎస్‌లో పెద్దపీట వేసేందుకు యత్నిస్తున్నారని తెలుస్తోంది. సముచిత స్థానాలు లభించేలా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఎంపీ బాల్క సుమన్ కూడా అదే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో శ్రీరాంపూర్ ఏరియాలో బాల్క సుమన్, రామగుండంలో వివేక్ ప్రత్యేకంగా దృష్టి పెట్టి టీబీజీకేఎస్ విజయానికి కృషి చేశారు. ఈ క్రమంలోనే తమ అనుచరులకు పదవులు ఇప్పించేందుకు కృషి చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఇటీవల ఇతర యూనియన్ల నుంచి టీబీజీకేఎస్‌లో చేరిన వారికి సముచిత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం భావిస్తున్నట్లు సమాచారం. ఈ పరిణామాల క్రమంలోనే పూర్తి స్థాయి రాష్ట్ర కమిటీ జాప్యం జరుగుతోందని యూనియన్ నేతలు పేర్కొంటున్నారు.

మందమర్రి నుంచి ఫిర్యాదు...

టీబీజీకేఎస్ సంస్థలోని 9 ఏరియాల్లో గెలవగా, మందమర్రి, భూపాలపల్లిలో మాత్రం ఓడిపోయింది. దీనిపై కొందరు నాయకులు సీఎంకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మొన్నటి వరకు ఉపాధ్యక్షులుగా ఉన్న నాయకుడితో పాటు గతంలో ఈ పదవికి పోటీ పడిన పార్టీ నాయకుడి పరస్పర విభేదాల వల్లే యూనియన్ ఓటమికి దారితీసిందన్నది ఫిర్యాదులో పేర్కొనట్లు సమాచారం. ఏదేమైనా టీబీజీకేఎస్ కమిటీ నియామకంలో జాప్యం చేయకుండా సీఎం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఇంటెలిజెన్స్, విజిలెన్స్ నివేదికల ఆధారంగా..

టీబీజీకేఎస్ కమిటీ కూర్పు కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ఇంటెలిజెన్స్, విజిలెన్స్ శాఖల నివేదికలు తెప్పించుకున్నట్లు సమాచారం. ఎన్నికల నాటి నుంచి ఇప్పటి వరకు అన్ని ఏరియాల్లో ఉన్న వాస్తవ పరిస్థితిని నివేదికల ఆధారంగా పరిగణనలోకి తీసుకుంటారని సీనియర్లు చెబుతున్నారు. పైరవీలు చేసే నాయకులు, పనుల కోసం కార్మికుల నుంచి డబ్బులు తీసుకున్న నేతలపై సీఎం కేసీఆర్ ఆగ్రహంగా ఉన్నవిషయం తెలిసిందే.

లక్ష్యసాధనకు సమష్టిగా సాగాలి

డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్



ప్రణాళిక మ్యాప్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్లు

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సింగరేణి డైరెక్టర్లు భాస్కర్‌రావు, చంద్రశేఖర్ సూచించారు. గురువారం ఆర్జీ–2 ఏరియా జీఎం కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలో ప్రస్తుతం చేరుకున్న లక్ష్యాలు, ఇంకా చేరుకోవాల్సిన లక్ష్యాలను వారు అధికారులతో చర్చించారు. ఆర్థిక సంవత్సరం చివరినాటికి వంద శాతం ఉత్పత్తి సాధించేలా ముందుకు సాగాలన్నారు. ఓసీపీ–3లో నూతనంగా వచ్చిన భారీ యంత్రాల పనితీరు, భూగర్భగనుల్లో ఇటీవల కొనుగోలు చేసిన ఎస్‌డీఎల్, ఎల్‌హెచ్‌డీ యంత్రాల పనితీరు తెలుసుకున్నారు. సంస్థలోనే మెగా ఓసీపీగా రూపాంతరం చెందిన ఓసీపీ–3 ప్రాజెక్టులో అదేస్థాయిలో ఉత్పత్తి సాధించాలన్నారు. ఈసమావేశంలో ఆర్జీ–2 జీఎం విజయబాబు, అధికారులు పాల్గొన్నారు.

ఉత్పత్తి సామర్థ్యం పెంచాలి

కోల్‌బెల్ట్ (భూపాలపల్లి జిల్లా):

ఏరియాలోని భూగర్భగనుల్లో ఉత్పత్తి సామర్థం పెంచాలని సింగరేణి డైరెక్టర్‌లు భాస్కర్‌రావు (ప్లానింగ్ అండ్ ప్రాజెక్టు), చంద్రశేఖర్ (ఆపరేషన్స్) ఆదేశించారు. భూపాలపల్లి జీఎం కార్యాలయంలో గురువారం జనరల్ మేనేజర్ పి కొండయ్య అధ్యక్షతన నిర్వహించిన ఏరియాస్థాయి సమీక్ష సమావేశంలో వారు మాట్లాడారు. గత నెలలో కేటీకే–1లో 71 శాతం, కేటీకే –5లో 64 శాతం, కేటీకే–6లో 63 శాతం, కేఎల్‌పీలో 56 శాతం మాత్రమే ఉత్పిత్తి సాధించారంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. 2016 డిసెంబర్‌తో పోల్చితే తక్కువగా నమోదు చేయటం సరికాదన్నారు. మార్చి, ఏప్రిల్ నాటికి కొత్తవి 20 ఎస్‌డీఎల్ యంత్రాలను అందించేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం ఈ ఆర్థిక సంవత్సరంలో గడచిన 9 మాసాల్లో బొగ్గు ఉత్పత్తి శాతంను దృష్టిలో ఉంచుకొని కార్మికులకు ప్రత్యేక ఇన్సెంటీవ్‌ను అమలు చేస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్‌లు సూచించారు. ఈసమీక్షలో ఎస్‌ఓటుజిఎం పద్మనాభరెడ్డి, గ్రూపు ఆఫ్ ఏజంట్‌లు వెంకట్రామిరెడ్డి, రఘుపతి, టీవీరావు, గనుల మేనేజర్‌లు డానీల్ కుమార్, విజయప్రసాద్, గోపాల్‌సింగ్, రవీంద్రనాథ్ ఠాకూర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సింగరేణి విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

సింగరేణి(కొత్తగూడెం): గత నెల 23,24 తేదీలలో హైదరాబాద్‌లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో సింగరేణి మహిళా డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థినులు అత్యంత ప్రతిభ కనబరిచారు. జాహ్నవి బంగారు పతకాన్ని, పి.మౌనిక, బి అశ్విని కాంస్య పతకాలు సాధించారు. కె నిఖిత వెండి పతకాన్ని , కె బసీద, బి. అశ్విని, పి మౌనిక కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. పోటీలకు చీఫ్ జడ్జిగా వ్యవహరించిన వరల్డ్ ఛీప్ కరాటే కోచ్ వైన్ మెక్ డోనాల్డ్(ఆస్ట్రేలియా) చేతుల మీదుగా పతకాలను అందజేశారు. విద్యార్థినులను, కరాటే కోచ్ ఎం లతను, కళాశాల కరస్పాండెంట్ ఎం రాంనారాయణ, ప్రిన్సిపాల్ ఎం శైలజార్ఝూన్సీ, వ్యాయామ అధ్యాపకురాలు సావిత్రి, శిక్షకుడు రామస్వామి అభినందించారు.

అలరించిన బొమ్మల కొలువు

కోల్‌బెల్ట్(భూపాలపల్లి జిల్లా): త్వరలో జరగనున్న మేడారం జాతరను పురస్కరించుకుని భూపాలపల్లి సింగరేణి లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో గురువారం సాయంత్రం మంజూర్ నగర్ బంగ్లాస్ ఏరియాలో బొమ్మల కొలువు నిర్వహించారు. వనదేవతలు కొలువుదీరినట్లుగా తీర్చిదిద్దారు. సేవా అధ్యక్షురాలు పి క్రిష్ణవేణి కొండయ్య, లేడీస్ క్లబ్ కార్యదర్శి సుజాత రఘుపతి, ఉమా భాస్కర్‌రావు, పద్మ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



దేవతల విగ్రహాల వద్ద అతిథులు



బొమ్మల కొలువులో ఏర్పాటు చేసిన బొమ్మలు

ఇల్లెందు సీహెచ్‌పీకి రూ. లక్ష ప్రోత్సాహకం

ఇల్లెందుఅర్బన్(భద్రాద్రి కొత్తగూడెం):

సింగరేణి ఇల్లెందు ఏరియా సీహెచ్‌పీ వార్ఫ్‌లోడింగ్ కార్మికులు డిసెంబర్ నెలలో 100 రేక్‌ల బొగ్గును రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే రికార్డు సృష్టించారు. సుమారు 4 లక్షలకు పైగా టన్నుల బొగ్గును రైల్వే మార్గం ద్వారా రవాణా చేశారు. సీహెచ్‌పీ కార్మికుల కష్టాన్ని గుర్తించిన సంస్థ సీఎండీ శ్రీధర్ సీహెచ్‌పీ కార్మికులకు రూ.లక్ష నగదు ప్రోత్సాహాన్ని ప్రకటించారు. ఏరియా జీఎం కందుకూరి లక్ష్మీనారాయణ, ఎస్వోటుజీఎం మల్లెల సుబ్బారావు, సీహెచ్‌పీ డీఈ క్రిష్టఫర్, క్వాలిటీ అధికారి పాషా కార్మికులను అభినందించారు.



వెండితెర



హలో
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీప
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

ఎంసీప
వెంకటరమణ
(కాగజ్‌నగర్)11.00,2.00, 6.00, 9.00

వారసంత కోసం శ్రమదానం

తిర్యాణి: మండల కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తా సమీపంలోని రామాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించే సంత కోసం ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా వారసంత జరిగే స్థలంలో ఉన్న మట్టిని, రాళ్లను తొలగించి చదును చేశారు. వారసంతలో వ్యాపారులు వారి వారి స్థానాల్లో కూర్చొనేందుకు కూర్చుని అమ్మకాలు సాగించడానికి మార్కింగ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాయెంగి మల్లేశ్, నాయకులు జగదీష్, ఏఎంసీ డైరెక్టర్ ముత్యం రాజయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ బొమ్మగోని శంకర్, నాయకులు పరిశీలించారు.



సంతలో మట్టిని తొలగిస్తున్న ఎస్సై శ్రీనివాస్, తలండి, పెర్కపల్లి మహిళలు, ఆటోడ్రైవర్లు

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు

ఆసిఫాబాద్‌రూరల్: స్వామి వివేకానంద 156వ జయంతి వేడుకలను పురస్కరించుకుని శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఆసిఫాబాద్, వాంకిడి, కెరమెరి మండలాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 'స్వామి వివేకానంద జీవిత సందేశం' పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి బూర్గుడ ఉన్నత పాఠశాల విద్యార్థిని తిరుమలకు రూ.1,500, ద్వితీయ బహుమతి జన్కాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కిరణ్‌కు రూ.వెయ్యి, తృతీయ బహుమతి బూర్గుడ ఉన్నత పాఠశాల విద్యార్థిని సాయిశృతికి రూ.500 నగదు రూపంలో జన్కాపూర్ ప్రధానోపాధ్యాయుడు జబ్బార్ చేతుల మీదుగా బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ కార్యదర్శి కోరెడ్డి, సభ్యులు హన్మండ్లు, ఉపాధ్యాయులు సుదర్శన్, కృష్ణ, విష్ణు, ప్రవీన్, వాసుదేవ్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



బహుమతులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

'లంబాడాలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వొద్దు'

తహసీల్దార్ కార్యాలయాల్లో ఆదివాసీల వినతులు

ఆసిఫాబాద్‌క్రైం: లంబాడలను తక్షణమే ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ నాయకులు గురువారం తహసీల్ధార్ భౌమిక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు కోట్నాక విజయ్ మాట్లాడారు. ఆదివాసీ జేఏసీ నాయకులు మర్సు కోలా సరస్వతి, సుధాకర్, నవీన్, రాహుల్, ఆత్రం భీంరావు, సాయినాథ్, సీతారాం, రాము, రవి ఉన్నారు.

కెరమెరి మండలంలో..

కెరమెరి: లంబడాలకు ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వొద్దని ఆదివాసీ విద్యార్థి సంఘం, ఆదివాసీ ఐక్యకార్యచరణ సమితి నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ రాజేశ్వరీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లంబాడాల వల్ల నిజమైన ఆదివాసిలకు అన్యాయం జరుగుతుందన్నారు. అందుకు వారికి ఏజెన్సీ పత్రాలు, కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకూడదన్నారు. గతంలో ఇచ్చిన ఏజెన్సీ సర్టిఫికెట్లపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని పేర్కొన్నారు. అక్రమంగా ఏజెన్సీ పత్రాలు జారిచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కుడ్మెత సోము, కనక ప్రభాకర్, కుమ్రం భీంరావు, పెందోర్ ఆనందరావు, దండేరావు, జంగు పాల్గొన్నారు.

రెబ్బెనలో..

రెబ్బెన: లంబాడీలకు ఎస్టీ కుల దృవీకరణ, ఏజెన్సీ దృవీకరణ పత్రాల జారీని నిలిపి వేయాలని ఆదివాసీ కోలవార్ (మన్నెవార్) సేవా సంఘం మండల అధ్యక్షుడు మైలారపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఇన్‌చార్జి తహసీల్దార్ విష్ణుకు వినతిపత్రాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొడిపె వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి పోషమల్లు, తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్గటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



రెబ్బెన: తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

రెబ్బెన: పాడి పశువుల యజమానులు, రైతులు సకాలంలో టీకాలు అందించి సీజనల్ వ్యాధుల నుంచి పశువులను కాపాడుకోవాలని జెడ్పీటీసీ అజ్మీర బాబురావు అన్నారు. గురువారం మండలంలోని గోలేటిలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 253 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి సాగర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మురళీబాయి, సిబ్బంది పాల్గొన్నారు.

కెరమెరి మండలంలో..

కెరమెరి: మండలంలోని సాంగ్వి గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేసినట్లు పశు వైద్యాధికారి డా.విశ్వజీత్ తెలిపారు. మొత్తం 200 పశువులకు టీకాలు వేసినట్లు పేర్కొన్నాడు. చలికాలంలో వచ్చే వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆయన వెంట సర్పంచ్ లింబారావు, సహాయకులు శంకర్, సురేశ్ ఉన్నారు.

తిర్యాణిలో..

తిర్యాణి: లింగాపూర్ మండలం లొద్దిగూడ గ్రామ పంచాయతీలోని కీంనాయక్‌తండాలో గురువారం తిర్యాణి పశువైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 720 పశువులకు చికిత్సలు చేశారు. ఈ వైద్యాధికారి ప్రశాంత్ మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా చూసుకోవాలని, సకాలంలో వ్యాధి నిరోదక టీకాలు వేయించాలన్నారు. రైతులు పశువులును కనిపెట్టికుని ఉండాలన్నారు. నాటు వైద్యం చేసి పశు సంపదకు ముప్పు తీసుకురావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాకేశ్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లాను అక్షరాస్యతలో ముందుంచేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. గురువారం తన నివాసం వద్ద టీపీయూఎస్ 2018 క్యాలెండర్‌ను ఆ సంఘం ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక జిల్లా ఏర్పాటుతో విద్య పరంగా జిల్లాను ముందు వరసలో ఉంచాలన్నారు. రాబోయే 'పది' పరీక్షల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టేలా ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగలన్నారు.

దాతల సహకారం ఎంతో విలువైనది

రెబ్బెన: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని ఎంఈవో వెంకటేశ్వరస్వామి అన్నారు. తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామానికి చెందిన మాసాడి వసుధర్(కానిస్టెబుల్) గురువారం మండలంలోని ధర్మారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన 33 మంది విద్యార్థులకు స్వెటర్లను విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో హాజరయ్యారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేష్, పాఠశాల హెచ్ఎం రజిత, ఉపాధ్యాయురాలు సంగీత, సీఆర్పీలు రాజేశ్, దేవేందర్ పాల్గొన్నారు.



విద్యార్థులకు స్వెటర్లు అందిస్తున్న ఎంఈవో

'దాడిచేసిన వారిపై చర్య తీసుకోవాలి'

ఆసిఫాబాద్‌క్రైం: భీమా కోరెగావ్‌లో విజయ దివాస్ సందర్భంగా పాల్గొనడానికి వెళ్లిన దళితులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మాల మహనాడు జిల్లా యువజన అధ్యక్షుడు చాపిడి సురేశ్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ దళితులకు రక్షణ కల్పించడంలో మహారాష్ట్రలోని ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆరోపించారు. దాడిపై సుప్రింకోర్టు న్యాయమూర్తి ద్వారా సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు దుర్గం రాజు, వెంకటేశ్, శ్రీనివాస్, అఖిల్, రమేశ్ ఉన్నారు.



మాట్లాడుతున్న చాపిడి సురేశ్

సేవ ద్వారానే సమాజంలో గుర్తింపు

ఆసిఫాబాద్‌క్రైం: సేవ చేయడం ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందని సంఘ సేవక్ యువజన సంఘం అధ్యక్షుడు జంజిరాల సంజీవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు తమ వంతుగా గురువారం అల్పాహారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వామ్యం కావాలని కోరారు. యువత సేవా కార్యక్రమాలు ముందుడి నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆ సంస్థ సభ్యులు రాపర్తి కార్తీక్, సాయి, సంతోశ్ ఉన్నారు.

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల


CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2 + x_1}{k+1}, \frac{ky_2 + y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points $A(x_1, y_1)$ and $B(x_2, y_2)$ are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and $C(x_3, y_3)$ are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$
- Area of ΔAOB with vertices $A(x_1, y_1)$, $B(x_2, y_2)$ and O (0, 0) is the numerical value of the expression $= \frac{1}{2}\left|x_1y_2 - x_2y_1\right|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $= \frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC = $= \sqrt{s(s-a)(s-b)(s-c)}$ where $s = \frac{a+b+c}{2}$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m = \frac{y_2 - y_1}{x_2 - x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y) = \left(\frac{m_1x_2 + m_2x_1}{m_1 + m_2}, \frac{m_1y_2 + m_2y_1}{m_1 + m_2}\right)$$

$$\Rightarrow \left(\frac{2(4) + 3(-1)}{2+3}, \frac{2(-3) + 3(7)}{2+3}\right)$$

$$\Rightarrow \left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right) \Rightarrow \left(\frac{5}{5}, \frac{15}{5}\right) \Rightarrow (1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP = \frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP = \frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB} = \frac{3}{7}$

$\frac{AP}{AP + PB} = \frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

⇒ 4AP = 3PB ⇒ $\frac{AP}{PB} = \frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2) + 4(-2)}{3+4}, \frac{3(-4) + 4(-2)}{3+4}\right)$$

$$P(x, y) = \left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right) \Rightarrow \left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5, -2) = \left(\frac{\frac{x}{2} + x + 1}{2}, \frac{\frac{y+1}{2} + y - 3}{2}\right)$$

$$\Rightarrow \left(\frac{\frac{x}{2} + x + 1}{2}\right) = 5 \Rightarrow \frac{x + 2x + 2}{4} = 5$$



⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\left(\frac{\frac{y+1}{2} + y - 3}{2}\right) = -2 \Rightarrow \frac{y + 1 + 2y - 6}{4} = -2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0) = \left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0) = \left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right) \Rightarrow \frac{5+x}{3} = 0 \Rightarrow x = -5$

$\frac{y+1}{3} = 0 \Rightarrow y = -1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right) = \left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow \left(\frac{15}{2}, \frac{5}{2}\right) = \left(\frac{8+p}{2}, \frac{5}{2}\right) \Rightarrow \frac{8+p}{2} = \frac{15}{2}$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB = $\frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{(1.3) - (-3.7)}{-2.4 - (-1.4)}$

$= \frac{1.3 + 3.7}{-2.4 + 1.4} = -5$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB = $\frac{y_2 - y_1}{x_2 - x_1} = \frac{-2-8}{(-2)-(-2)} = \frac{-10}{0}$ = underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$= \frac{1}{2}\left|x_1(y_2 - y_3) + x_2(y_3 - y_1) + x_3(y_1 - y_2)\right|$

$= \frac{1}{2}\left|0(0-2) + 3(2-0) + 0(0-0)\right|$

$= \frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$= \frac{1}{2}\left|x_1y_2 - x_2y_1\right|$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right) = (-2, 3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2 = \frac{y_2 - y_1}{x_2 - x_1} \Rightarrow 2 = \frac{3-5}{x-2} \Rightarrow 2 = \frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$\therefore \left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right) = (1, -3) \Rightarrow \frac{x+4}{2} = 1$

$\Rightarrow \frac{x+4}{2} = 1 \Rightarrow x + 4 = 2 \Rightarrow x = -2$

$\Rightarrow \frac{y-1}{2} = -3 \Rightarrow y = -5$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్, బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్, పెర్కకొండారం. నల్గొండ జిల్లా.

టీఎస్‌పీఎస్సీ టీఆర్‌టీ ఎస్‌జీటీ/ఎస్‌ఏ-బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్ 4) ఆర్థ్రోపోడ

2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ 3) అనెలిడ 4) పొరిఫెర

3. ద్విపార్శ్వ సౌష్ఠవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
1) గుండ్రటి పురుగులు 2) బద్దె పురుగులు 3) వానపాములు 4) కీటకాలు

4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
1) హెకెల్ 2) విట్టేకర్ 3) కోప్‌లాండ్ 4) లిన్నియస్

5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా 3) ఫంజై 4) మొనీరా

6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
1) ఫంజై 2) మొనీరా 3) ప్రొటిస్టా 4) ప్లాంటే

7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
1) ప్రజాతి 2) జాతి 3) ఉపజాతి 4) కుటుంబం

8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
1) లిన్నియస్ 2) హెకెల్ 3) జాన్‌రే 4) హుకర్

9. పరాశరుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
1) ఆయుర్వేద గుణం 2) పుష్ప లక్షణం 3) ఆవాసం 4) ఏదీకాదు

10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
1) రాజ్యం 2) వర్గం 3) కుటుంబం 4) రంగం

11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
1) ప్రొటిస్టా 2) ఫంజై 3) మొనీరా 4) ప్లాంటే

12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) మెటాఫైటా 4) మెటాజోవా

13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
1) మొనీరా 2) ప్రొటిస్టా 3) ఫంజై 4) ఎనిమేలియా

14. ఫంజై రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) అన్నీ బహుకణ జీవులు
2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
4) పైవన్నీ సరైనవే

15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
1) మొలస్కా 2) ఆర్థ్రోపోడ 3) అనెలిడ 4) పొరిఫెరా

16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
1) ఇఖైనోడర్మట 2) మొలస్కా 3) అనెలిడ 4) ఆర్థ్రోపోడ

17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
1) అనెలిడ 2) మొలస్కా 3) ఆర్థ్రోపోడ 4) ఇఖైనోడర్మట

18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
1) అనెలిడ 2) ఇఖైనోడర్మట 3) మొలస్కా 4) ఆర్థ్రోపోడ

19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి 3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి

20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
1) 1856 2) 1758 3) 1859 4) 1885

21. పట్టుపురుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
1) లూయిస్ పాశ్చర్
2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
3) ఆచార్య మహేశ్వరి
4) టి.ఎస్. వెంకట్రామన్

22. ‘ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
1) నాగ్‌పూర్ 2) పుణె 3) లక్నో 4) కటక్

23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్ 3) విలియమ్ హార్వే 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
1) జంతు భౌగోళిక శాస్త్రం
2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ

25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) వెంకట్రామన్ 2) స్వామినాథన్ 3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ

26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
1) ధనుర్వాతం 2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు 4) టైఫాయిడ్

27. MMR (Measles, Mumps, and Rubella) వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
1) బాక్టీరియల్ 2) వైరల్ 3) 1, 2 4) ఫంగల్

28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
ఎ) మలేరియా బి) బోదకాలు సి) డెంగ్యూ డి) మెదడువాపు
1) ఎ, బి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
1) అతి శీతల 2) అతి ఉష్ణ 3) సాధారణ 4) 1, 2

30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
1) కలరా బాక్టీరియా 2) క్షయ బాక్టీరియా 3) అల్సర్ బాక్టీరియా 4) ప్లేగు బాక్టీరియా

31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
1) విల్కిన్సన్, మేయర్ 2) ఫ్లోరీ, చైన్ 3) హార్వే, ఫలాడే 4) మాల్పిజీ, హార్వే

32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం 2) శరీర ధర్మ శాస్త్రం 3) అణుజీవ శాస్త్రం 4) జీవరసాయన శాస్త్రం

33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
4) IARI, IISR

34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
ఎ) NIN(National Institute of Nutrition)
బి) NIO(National Institute of Oceanography)
సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
డి) NIV(National Institute of Virology)
1) ఎ, డి 2) బి, సి 3) బి, డి 4) ఎ, సి

35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
1) కుటుంబం 2) ప్రజాతి 3) జాతి 4) తరగతి

36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
2) గతిశీలమైంది 3) స్థిరమైంది
4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం

37. జతపరచండి.
శాస్త్రవేత్త
a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్ c) ఎల్లాప్రగడ సుబ్బారావు d) జోనస్ సాల్క్
ఆవిష్కరణ
i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్ iii) పోలియో వ్యాక్సిన్ iv) మశూచి వ్యాక్సిన్
1) a-ii, b-iii, c-iv, d-i
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
1) రాబర్ట్ బ్రౌన్ 2) ప్లీడన్ 3) గాల్టీ 4) అరిస్టాటిల్

39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
1) నెహేమియా గ్రూ 2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్ 4) స్టీఫెన్ హేల్స్

40. జతపరచండి.
శాస్త్రవేత్త
a) సర్ రొనాల్డ్ రాస్ b) వాట్సన్, క్రిక్ c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్ d) హరగోవింద్ ఖొరానా
నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
i) 1902 ii) 1968 iii) 1945 iv) 1962
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-iv, b-iii, c-i, d-ii
4) a-iii, b-ii, c-i, d-iv

41. జతపరచండి.
శాస్త్రవేత్త
a) డార్విన్ b) చార్లెస్ లయెల్ c) మాల్థస్ d) రుడాల్ఫ్ విర్కోవ్
గ్రంథం
i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్ iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ iv) ఆన్ ద ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
1) a-i, b-iv c-iii, d-ii
2) a-iv, b-ii, c-i, d-iii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-ii, c-i, d-iv

42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
1) కేన్సర్ 2) టైఫాయిడ్ 3) పోలియో 4) డెంగ్యూ

43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
1) ఇంధనాలు 2) ఎముకలు 3) పాదముద్రలు 4) శిలాజాలు

44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
1) పంచానన్ మహేశ్వరి 2) టి.ఎస్. వెంకట్రామన్ 3) బీర్బల్ సహానీ 4) ఎం.ఎస్. స్వామినాథన్

45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
1) రుడాల్ఫ్ విర్కోవ్ 2) థియోడర్ ష్వాన్ 3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్

46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం HCl లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
1) ప్రొటిస్టా 2) మొనీరా 3) ప్లాంటె 4) ఫంజై

47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
1) మమ్మేలియా 2) ఆర్థ్రోపోడ 3) ప్రోటోజోవా 4) నెమటోడ

48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
1) సర్ రోనాల్డ్ రాస్ 2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్ 4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్

49. ‘మున్‌జెల్లీ’ ఏ వర్గానికి చెందిందో? *(DSC- 2004)*
1) పొరిఫెర 2) టినోఫొర 3) ఇఖైనోడర్మట 4) నెమటోడ

50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా 3) ఫంజై 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2O)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.

అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.

మీకు తెలుసా?


సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?



ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.




→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లిష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!

జాతీయస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి



కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



విజేతలతో పాఠశాల ప్రతినిధులు

- వాంకిడి జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు
- అట్టహాసంగా జిల్లాస్థాయి ఖేల్‌ఖూద్ పోటీలు

ఆసిఫాబాద్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదగాలని వాంకిడి జెడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్‌లో గురువారం సరస్వతి విద్యాపీఠం హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఖేల్‌ఖూద్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీలను ఉదయం ఎంఈవో శంకర్ ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని, ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ పోటీల్లో అండర్ 12, 14, 17 విద్యార్థులకు ఖోఖో, కబడ్డీ, పరుగుపందెం, లాంగ్ జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్క్, క్యారమ్, చెస్, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, కెరమెరి మండలాలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు డాక్టర్ సంగర్స్‌వామన్‌రావు, అక్కు విజయ్‌కుమార్, గుర్రాల వెంకన్న, కోట వెంకన్న, వనపర్తి తిరుపతి, కాంట్రాక్టర్ అబుల్ ఫయాజ్, పూర్వ విద్యార్థులు సిద్దంసెట్టి కృపాల్, మల్లూరి శ్రీనివాస్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

అండర్–12, అండర్–17 కబడ్డీ, ఖోఖోతోపాటు అండర్–14 కబడ్డీ బాలురు, బాలికల విభాగంలో ఆసిఫాబాద్ శిశుమందిర్ విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. షాట్‌పుట్‌లో కెరమెరికి చెందిన వసాకే రాజేశ్వర్, 400 మీటర్ల పరుగు పందెంలో కెరమెరికి చెందిన వసాకె రాహుల్ ప్రథమ స్థానంలో నిలిచారు. లాంగ్‌జంప్‌లో కాగజ్‌నగర్‌లోని ద్వారకానగర్‌కు చెందిన జి.కార్తిక్ ప్రథమ, లాంగ్‌జంప్‌లో కాగజ్‌నగర్‌లోని బాలాజీనగర్‌కు చెందిన పి.మేఘన ప్రథమ, 600 మీటర్ల పరుగు పందెంలో ద్వారకానగర్‌కు చెందిన ఎల్.సంధ్య ప్రథమ, 400 మీటర్ల పరుగుపందెంలో జి.కార్తిక్ ప్రథమ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఈ నెల 6,7 తేదీల్లో ఆదిలాబాద్‌లో జరిగే విభాగ్‌స్థాయి (అంతర్‌జిల్లా) పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు గుండేటి కోటేశ్వర్ తెలిపారు.

17 నుంచి కందుల కొనుగోళ్లు



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ అశోక్‌కుమార్

ఆసిఫాబాద్: రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నాలుగు కందుల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు జేసీ అశోక్‌కుమార్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని జేసీ చాంబర్‌లో కందుల కొనుగోళ్లపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రైతుల సౌకర్యం కోసం జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, సిర్పూర్(యు), జైనూర్‌లో ఈ నెల 17,18 తేదీల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామన్నారు. గతంలో జిల్లాలో మూడు కొనుగోలు కేంద్రాలు ఉండగా, ఈ ఏడాది కాగజ్‌నగర్‌లో కొత్తగా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 5,450 నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి, చెత్తాచెదారం, తేమ లేకుండా కందులను ఆరబెట్టి మార్కెట్‌కు తేవాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటపుడు ఆధార్ కార్డు, ఏఈవో, ఎంఏవో ధ్రువీకరణ పత్రాలు, బ్యాంకు ఖాతానంబర్, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ జిరాక్స్‌కాపీలతోపాటు మొబైల్ నంబర్, పట్టాపాస్‌బుక్ జిరాక్స్ కాపీలు తీసుకొని రావాలన్నారు. కాగజ్‌నగర్, సిర్పూర్(యు)లలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో, ఆసిఫాబాద్, జైనూర్‌లలో కోఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోళ్లు చేపట్టనున్నట్లు జేసీ పేర్కొన్నారు. సమావేశంలో మార్క్‌ఫెడ్ డీఎం గౌరీ శంకర్, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ గోపాల్, జిల్లా సహకార సంస్థ అధికారి మద్దిలేటి, డీసీవో రబ్బాని, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎస్పీఎంను సందర్శించనున్న విదేశీ కంపెనీలు

ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



కంపెనీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కోనప్ప

కాగజ్‌నగర్‌టౌన్: త్వరలో దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు ఎస్పీఎంను సందర్శించనున్నాయని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. పేపర్ మిల్లులో గురువారం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్మికులంతా కలిసికట్టుగా కంపెనీలో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించడం హర్శించదగ్గ విషయమన్నారు. ఈ నెల 10 తర్వాత పలు కంపెనీలు సందర్శిస్తాయని పేర్కొన్నారు. అంతే కాకుండా జనవరి చివరికల్లా ఎన్‌సీఎల్‌టీ తీర్పు వెలువడుతుందన్నారు. మలేషియా, అమెరికా కంపెనీలతోపాటు దేశీయ కంపెనీలు వస్తాయన్నారు. పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ చొరవతో కంపెనీ పునఃప్రారంభమవుతుందన్నారు. అంతకు ముందు కంపెనీలోని బాయిలర్, 132 కేవీ సబ్‌స్టేషన్, చిప్పర్‌హౌస్, ఫైబర్‌లైన్, వర్క్‌షాప్, పవర్‌ప్లాంట్, ఎస్‌ఆర్‌ప్లాంట్, టీంఆఫీస్, పేపర్ మిషన్‌లను ఆయన పరిశీలించారు. శ్రమదానం చేస్తున్న కార్మికులకు భోజనం ఏర్పాటు చేసి, కార్మికులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్‌యాదవ్, శివమల్లన్న ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వర్, నాయకులు పట్టప్రసాద్, కోండ్ర జగ్గాగౌడ్, జాకీర్‌షరీఫ్, కుశన రాజన్న, రామరావు, సుబాన్, మజీద్ పాల్గొన్నారు.

ప్రపంచానికే మార్గదర్శకుడు బ్రెయిలీ

- పీడీ సావిత్రి
- ఘనంగా జయంతి వేడుకలు



బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేస్తున్న దివ్యాంగులు, అధికారులు

ఆసిఫాబాద్‌రూరల్: ప్రపంచంలోని అంధులకు లూయిస్ బ్రెయిలీ మార్గదర్శకుడయ్యారని జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి అన్నారు. గురువారం స్థానిక సంక్షేమశాఖ కార్యాలయంలో బ్రెయిలీ జయంతి వేడుకలు నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పీడీ మాట్లాడుతూ బాహ్య నేత్రాలు లేకున్నా భావనేత్రాలతో లోకాన్ని చూసే వారికి స్ఫూర్తి ప్రదాత అయ్యారని కొనియాడారు. ఆరు చుక్కల పలక లిపిని అంధులకు ఉపయోగపడేలా కనుగొన్నారన్నారు. ఆయన అంధులకు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. దివ్యాంగులు లక్ష్యాలను పెట్టుకొని వాటిని సాధించేందుకు పట్టుదలతో ముందుకు సాగలన్నారు. జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు ఇస్లాంబిన్ మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. జిల్లాలోని అంధుల కోసం విద్య, ఉపాధి రంగాల్లో ప్రత్యేక ఉపాధ్యాయులు, ఇతర సౌకర్యాలు కల్పించడంతోపాటు వసతిగృహన్ని ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐఈఆర్‌పీ ప్రత్యేక ఉపాధ్యాయుడు వెంకటరమణ, దివ్యాంగులు శిరీష, నారాయణ, శ్రీనివాస్, రాజయ్య, రాజు పాల్గొన్నారు.

లంబాడాలకు
ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వొద్దు

జైనూర్(ఆసిఫాబాద్): మండలంలోని లంబాడాలకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వొద్దని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు గెడం గోపీచంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. గతంలో లంబాడాలు ఇక్కడ లేరని, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఎస్టీ జాబితాలో చేరడంతో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. లంబాడాలకు కులధ్రువీకరణ పత్రం, ఏజెన్సీ పత్రాలు ఇవ్వడంతో తమకు రావాల్సి ఉద్యోగాలు నష్టపోతున్నామన్నారు. కార్యక్రమంలో జనగాం సర్పంచ్ ఎందూర్ అర్జున్, మెస్రం మోతీరాం, గెడం బొజ్జు, కుడిమెక తక్కారాం, మెష్రం నాగోరావు, పందుల శేకు, మెస్రం భీంరావు పటేల్, మెస్రం మారు, కుర్సింగ కాశీరాం ఉన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: ఆదివాసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ రాంమోహన్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో లంబాడాలకు ఎస్టీ కుల ధ్రువీకరణ, ఏజెన్సీ సర్టిఫికెట్లు నిలుపుదల చేయాలన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడాం గణపతి, ఏజేసీ నాయకులు మాడావి ధర్మయ్య, నైతం శ్రీనివాస్,నాందేవ్, కుడిమేత మదునయ్య,సిడాం రాజేశ్వర్, సిడాం లక్ష్మణ్, తలండి లక్ష్మణ్ పాల్గొన్నారు.

17న 'మధ్యాహ్న' కార్మికుల సమ్మె



ఎంఈవోకు సమ్మె నోటీసు ఇస్తున్న కార్మికులు

రెబ్బెన(ఆసిఫాబాద్): వివిధ స్కీంలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో మధ్యాహ్న భోజన కార్మికులు సైతం పాల్గొంటున్నట్లు గురువారం ఎంఈవో వెంకటేశ్వరస్వామికి సమ్మె నోటీసును అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పాగిడి మాయ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజనం, ఆశ, ఏఎన్‌ఎం, సర్వశిక్ష అభియాన్ వంటి ప్రభుత్వ పథకాల్లో పని చేస్తున్న సిబ్బందిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనంగా రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఐఎస్‌ఐ సౌకర్యం కల్పిస్తూ 45వ ఇండియన్ లేబర్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. 2018–19 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వ పథకాలన్నింటికీ బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని కోరారు. పింఛన్ రూ. 3వేలు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన నిర్వహణను కేంద్రీకృత వంటకాల పేరుతో స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి విజయ, కార్మికులు శాంతాబాయి, రాజేశ్వరి, రాజుబాయి, శాంత, తానుబాయి, పోచుబాయి, చిన్నుబాయి, తారాబాయి పాల్గొన్నారు.



రోడ్డు నిర్మించండి



ఏళ్లగా కొనసాగుతున్న కచ్చా రోడ్డు

కెరమెరి: మండలంలోని కర్నెతగూడ, రావుజీగూడ గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. ప్రతిసారీ వేసిన మట్టి మట్టి రోడ్డు కొద్ది రోజులే ఉంటుంది. తరువాత కష్టాలు మళ్లీ మొదలవుతాయి. బీటీ వేయాలని అధికారులకు చాలాసార్లు విన్నవించాం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలి.

– ఆత్రం లింగు, కర్నెతగూడ

వాట్సప్ చేయండి

మీ దృష్టికి వచ్చిన సమస్యలు.. మీ చుట్టూ జరిగే అవినీతి అక్రమాలు.. ఆసక్తికర విశేషాలు ఏవైనా సరే... లక్షలాది మందితో పంచుకోవాలనుకుంటున్నారా? అయితే వాటిని మాకు పంపండి. దీనికోసం మీరు చేయాల్సిందల్లా మీరు గమనించిన అంశాల్ని మీ ఫోన్‌లో బంధించి మాకు వాట్సప్ చేయడమే. ప్రాధాన్యతను బట్టి వాటిని మేం ప్రచురిస్తాం. మరెందుకాలస్యం క్లిక్‌మనిపించండి.. వాట్సప్ చేయండి.

మా ఫోన్ నెంబర్ : 9440388923

వాహనాల తనిఖీ



వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై

దహెగాం: దహెగాం కాగజ్‌నగర్ ప్రధాన రహదారిపై ఎస్సై దీకొండ రమేశ్ ఆధ్వర్యంలో గురువారం వాహనాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనపత్రాలు లేని వాహనదారులకు, హెల్మెట్ ధరించని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు వాహనదారులు తమవెంట వాహనపత్రాలు తెచ్చుకోవాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

చింతలమానెపల్లి: పదో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీటీడీవో కృష్ణనాయక్ కోరారు. మండలంలోని బాబాపూర్, కేతిని బాలుర ఆశ్రమపాఠశాలలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు సులభమైన పద్ధతిలో పాఠాలు బోధించాలన్నారు. బాబాపూర్ ఆశ్రమ పాఠశాల్లో నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులు పరిశీలించారు. వసతి గృహాల్లో సరఫరా అవుతున్న వస్తువులను పరిశీలించి నాణ్యత పాటించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రాధాకిషన్, కన్నయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సంతలో సౌకర్యాలు నిల్

దహెగాం: ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వార సంతలో సౌకర్యాలు కరువయ్యాయి. పల్లెల్లో నిత్యావసర సరుకులు కొనుగోలు చేయడానికి ప్రజలు వారసంతకు వస్తుంటారు. వారానికి సరిపడా సరుకులు కోనుగోలు చేసుకుంటారు. సౌకర్యాలు లేక చిరు వ్యాపారులు, కొనుగోలుదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మంగళ, ఆదివారాల్లో సంత

మండలంలో రెండు వారసంతలు ఉన్నాయి. మంగళవారం దహెగాంలో, ఆదివారం కుంచవెల్లి గ్రామంలో సంతలు కొనసాగుతున్నాయి. మారుమూల పల్లెల ప్రజలు సంతకు భారీగా వస్తుంటారు. సంతలో వారానికి సరిపడా నిత్యావసర వస్తువులు, కూరగాయాలు ఇతర వస్తువులు కొనుగోలు చేసుకుంటారు. సంతలో సౌకర్యాలు లేక ప్రజలు చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రం, కుంచవెల్లిలోని సంతలో షెడ్లు లేవు. దీంతో డేరాలు కట్టుకోని వ్యాపారం చేస్తున్నామని పలువురు వాపోతున్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులు

దహెగాం, కుంచవెల్లిలో నిర్వహించే వారసంతలో ట్రాఫిక్‌తో ఇబ్బంది ఉందని ప్రజలు, వ్యాపారులు వాపోతున్నారు. రోడ్లపై సంత నిర్వహించడంతో ఇటు వ్యాపారులకు, అటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కుంచవెల్లిలో కూరగాయల వ్యాపారులు రోడ్డుపై పెట్టి విక్రయిస్తుంటారు. బస్ వచ్చినప్పుడు కూరగాయల దుకాణాలు తీయాల్సి వస్తుందని వాపోతున్నారు.



దహెగాంలోని వారసంత

- షెడ్లు కరువు
- ఆదాయం ఉన్న సౌకర్యాలు లేవు
- ట్రాఫిక్‌తో అవస్థలు పడుతున్న చిరువ్యాపారులు

తిరిగి బస్సు వెళ్లిన తర్వాత దుకాణాలు పెట్టుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సౌకర్యాలు కల్పించని అధికారులు

వారసంతలకు ప్రతీ సంవత్సరం ఆదాయం లక్షల్లో వస్తున్నా అక్కడ సౌకర్యాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండలవాసులు ఆరోపిస్తున్నారు. దహెగాం, కుంచవెల్లి సంతలకు తైబజార్ వేలంలో సుమారు 1.50 లక్షల వరకు ఆదాయం వస్తుందని పేర్కొంటున్నారు. పలుమార్లు సంతలో సౌకర్యాలు కల్పించాలని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా చూడాలని పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇబ్బందిగా ఉంది



సంతలో కనీస సౌకర్యాలు లేవు. దహెగాం సంతలో నీళ్ల వస్తున్నయి. కింద పెట్టుకొని వ్యాపారం చేయలేక పోతున్నం. కుంచవెల్లిలో రోడ్డుపై పెట్టుకోని విక్రయిస్తుంటాం. బస్‌లు, వాహనాలు వచ్చినప్పుడు దుకాణం తీయాల్సి వస్తుంది. దీంతో మాకు చాలా ఇబ్బందిగా ఉంది. అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలి.

– శంకరమ్మ, కూరగాయల వ్యాపారి

సౌకర్యాలు కల్పించాలి



ప్రతీవారం కూరగాయలు, సరుకులు కొనడానికి మేము అంగడికి పోతాం. అంగట్లో సౌకర్యాలు సరిగా లేవు. రోడ్ల మీద అంగడి పెడతండ్రు. ఇరుకుగా దుకాణాలు ఉంటున్నయి. మాకు బాగా ఇబ్బంది అయితంది. సౌకర్యాలు సార్లు కల్పించాలి.

– ఆత్రం చంద్రయ్య

'బ్రెయిలీ సేవలు మరువలేనివి'

కౌటాల: అంధుల ఆశాజ్యోతి లూయిస్ బ్రెయిలీ చేసిన సేవలు మరువలేనివని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల సత్యనారాయణ కొనియాడారు. మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తాలో గురువారం లూయిస్ బ్రెయిలీ 209వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ పంపిణీ చేశారు. వికలాంగుల హక్కుల సంఘం జిల్లా కోకన్వీనర్ కోసన్కార్ అనిల్, వృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు దాసరి విఠల్‌గౌడ్, మహిళా నాయకులు మోర్లె రాజుబాయి, నాయకులు మహేశ్, నక్క పెద్ద శంకర్, దుర్గం బానయ్య, గోగర్ల సురేష్, ఇరుగురపు విఠల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



కేక్‌కట్ చేస్తున్న నాయకులు

ఘనంగా కనకయ్య వర్ధంతి

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో గురువారం సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథ జిల్లా నాయకులు, రైతు కూలీ సంఘం ప్రధానకార్యదర్శి బావండ్లపల్లి కనకయ్య 24వ వర్ధంతిని నిర్వహించారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు చాంద్‌పాషా, అంబాల ఓదెలు, శివాజీ, 1969 ఉద్యమ ఫోరం నాయకులు నర్సయ్య, టీవీవీ జిల్లా ప్రధానకార్యదర్శి వేణు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి కృషి

కాగజ్‌నగర్: నియోజకవర్గంలోని ఆయా ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. పట్టణంలోని ఎస్పీఎం క్లబ్‌లో కోనేరు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టీఆర్‌టీ)కి ఉచిత శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులకు గురువారం స్టడీ మెటెరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు ఉద్యోగం సాధించాలన్నారు. కౌన్సిలర్ విజయ్ యాదవ్, ఈజ్‌గాం ఆలయ కమిటీ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్, పూర్ణచందర్ రావు, రమేశ్ తదితరులు ఉన్నారు.



టీఆర్‌టీ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ ఇస్తున్న ఎమ్మెల్యే

వెండితెర



మెంటల్ మదిలో
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15

10 (Ten)
బాలాజీ (బెల్లంపల్లి)

ఎంసీఏ
వెంకటరమణ 70ఎంఎం
(కాగజ్‌నగర్)11.00,
2.00,6.00, 9.00

సేవా కార్యక్రమాలు చేయాలి

కౌటాల: విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాలు చేయాలని తలోడి సర్పంచ్ టేకం సంతోష్ అన్నారు. కౌటాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని తలోడిలో చేపట్టిన ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం రెండో రోజు గురువారం కొనసాగింది. తలోడి గ్రామంలోని కాలనీల్లో విద్యార్థులు పారిశుధ్య పనులు చేశారు. తలోడి, నాగేపల్లి గ్రామాల్లో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం వారం రోజులు కొసాగుతుందని ప్రిన్సిపాల్ కృష్ణ తెలిపారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగాం అధికారులు ఎన్ రాము, ఆర్ రాజమల్లు, నాయకులు బండి శ్రీనివాస్, బి. సంతోష్, అధ్యాపకులు బాలకృష్ణ, అంజనేయులు, శ్రీనివాస్‌నాయక్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు చేస్తున్న విద్యార్థులు

పాఠశాలల తనిఖీ

బెజ్జూర్: మండలంలోని సలుగుపల్లి ఆశ్రమ గిరిజన ఉన్నత పాఠశాలను గురువారం డీటీడీవో కృష్ణనాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులు పరిశీలించారు. విద్యార్థులు నాణ్యమైన భోజనం పెట్టాలన్నారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు.



బెజ్జూర్:రికార్డులు పరిశీలిస్తున్న డీటీడీవో

సిర్పూర్(టి): మండలంలోని వేంపల్లి ప్రాథమిక పాఠశాలను, మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను గురువారం రాష్ట్ర మానిటరింగ్ పఎరిశీలకుడు రమేశ్, సహాయ పరిశీలకుడు దేవాజీ తనిఖీ చేశారు. పాఠశాలల్లో రికార్డులు పరిశీలించారు. పూర్తి నివేదికలను ఉన్నతాధికారుల నివేదిస్తామన్నారు. సీఆర్పీ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

బెజ్జూర్: ప్రతీ ఇంటా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి గంగాధర్ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్డి నిర్మించుకుంటే రూ.12,500లు నగదు ప్రభుత్వం అందజేస్తున్నారు. ఎంపీడీవో తోటాజీ, ఏపీవో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంగాధర్

దుండగులను కఠినంగా శిక్షించాలి

కౌటాల: మహారాష్ట్రలోని భీమాకోరేగావ్లో ఈనెల 1న జరిగిన అల్లర్లకు కారణమైన దుండగులను వెంటనే శిక్షించాలని అంబేద్కర్ సంఘం మండల యూత్ అధ్యక్షుడు దుర్గం జానకీరామ్ డిమాండ్‌చేశారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన శాంతి ర్యాలీలో మహర్లపై దాడి చేసినవారిని పట్టుకోవాలని డిమాండ్ చేశారు. దిలీప్‌కుమార్, రాంటెంకి అంబేద్కర్, సంతోష్, వసంత్‌రావు, విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఆటో, బైక్ ఢీ: ఇద్దరికి గాయాలు

బెజ్జూర్: మండలంలోని సలుగుపల్లి గ్రామ సమీపంలో గురువారం ఎదురు ఎదురుగా ఆటో, బైక్ ఢీకొన్నాయి. ఆటోలో వెళ్తున్న నాగుల్వాయి గ్రామానికి విటోభా కాలికి గాయం కాగా, బైక్‌పై వెళ్తున్న కమ్మర్‌గాం గ్రామానికి చెందిన సాయికుమార్ గాయాలైనట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు. గాయపడ్డ వీరిని బెజ్జూర్ పీహెచ్‌సీలో తరలించామన్నారు.

ఎల్కపల్లిలో పశువైద్యశిబిరం

పెంచికల్‌పేట్: మండలంలోని పల్కపల్లి గ్రామంలో గురువారం పశువైద్యాధికారి ధన్‌రాజ్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న మొత్తం 343 పశువులకు గాలికుంటు వ్యాధి టీకా వేశారు.సర్పంచ్ అజ్మీర పరేమేశ్వర్, మాజీ జెడ్పీటీసీ భక్తు రాంచందర్, సిబ్బంది శ్రీనివాస్, శివకుమార్, సీహెచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దహెగాం: మండలంలోని లగ్గాం, చౌక గ్రామాల్లో గురువారం మొత్తం 397 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేసినట్లు పశువైద్యాధికారి శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఉప సర్పంచ్ రమేశ్, రైతులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి ఆశయసాధనకు కృషి

- స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు శ్యాంరావు

పెంచికల్‌పేట్: మహిళాలోకాన్ని ప్రోత్సహిస్తూ అనేక ఉద్యమాలు చేసిన మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే ఆశయసాధనకు కృషి చేయాలని స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా అధ్యక్షుడు జాడి శ్యాంరావు కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను చైతన్యవంతుల్ని చేసిన మహోన్నత వ్యక్తి ఆమె అని కొనియాడారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. అంతకుముందు విద్యార్థులకు సావిత్రీబాయి పూలే జీవిత చరిత్రపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, కస్తూర్బా ఎస్‌వో కవిత, స్వేరోస్ మండల అధ్యక్షులు ప్రేమానందం, ప్రవీణ్‌కుమార్, శేఖర్, మాజీ జెడ్పీటీసీ భక్తు రాంచందర్, సిదార్థ సేవా సంస్థ అధ్యక్షుడు లహన్‌రాజ్, ఉపాధ్యాయులు భానుప్రకాశ్, సతీశ్, విజయలక్ష్మి, అశోక్, సుజాత, సులోచన, శారద, శ్రీధర్, విజయ్, రాంకుమార్, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్యాంరావు

లంబాడాలను తొలగించండి

పెంచికల్‌పేట్: రాష్ట్రంలో ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడాలను వెంటనే తొలగించాలని ఆదివాసీ గోండ్వాన ఐక్య కార్యాచరణ సమితి మండల అధ్యక్షుడు అలం లస్మయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తహసీల్దార్ రియాజ్ అలీకి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా వలస వచ్చిన లంబాడాలు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు పొందుతూ స్థానికంగా ఉన్న ఆదివాసీ గిరిజన యువకుల ఉపాధి అవకాశాలకు అడ్డుగా మారారన్నారు. లంబాడాల ఎస్టీ జాబితా నుంచి తొలగించే వరకూ ఉద్యమం కొనసాగిస్తామన్నారు. గిరిజన నాయకులు సిడాం భాస్కర్, సిడాం అశోక్ పాల్గొన్నారు.

బెజ్జూర్: లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివాసీ నాయకులు డిమాండ్‌చేశారు. ఈమేరకు గురువారం తహసీల్దార్ రఘునాథ్‌కు వినతిపత్రం అందించారు. సర్పంచ్ పెద్దల సుగుణ, మాడప శ్రీనివాస్, ఎంపీటీసీ పుష్పలత, ఆదివాసీ నాయకులు సిడాం సకారం, రాజారాం, పోర్తె శంకర్, వెనుకా శంకర్, కోడిపే శంకర్, సిడాం రాజారాం, తిరుపతి, కుర్సింగ ఓంప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



పెంచికల్‌పేట్: తహసీల్దార్ రియాజ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆదివాసీ నాయకులు

మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలి

కాగజ్‌నగర్‌రూరల్: కాగజ్‌నగర్ మున్సిపాలిటీలో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సీపీఎం పట్టణ కార్యదర్శి ముంజం ఆనంద్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలోని మార్కెట్ ఏరియాలో, సర్‌సిల్క్, పెట్రోల్ పంపు ప్రాంతాల్లో అధికారులు మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించకపోవడం శోచనీయమన్నారు. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. పట్టణ కమిటీ సభ్యులు సుదర్శన్, చాపిలే సాయికృష్ణ, జాడి మల్లయ్య, సంజీవ్, చంద్రయ్య, దస్తగిరి పాల్గొన్నారు.


నిర్మాణంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు

మార్కెట్ ఏరియాలో పాత మరుగుదొడ్లు, మూత్రశాలలు కూలగొట్టి పున:నిర్మాణం చేపడుతున్నామని మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. సులభ్ కాంప్లెక్స్ తరహా రాజీవ్ చౌక్‌లో మరుగుదొడ్డి, మూత్రశాలల నిర్మించేందుకు ప్రతిపాదన పంపించామన్నారు. త్వరలో పెట్రోల్ పంపు, సర్‌సిల్క్, మార్కెట్ ఏరియాలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు.

'మహాజన సోషలిస్ట్' ఆవిర్భావ వేడుకలు

కౌటాల: మహాజన సోషలిస్ట్ పార్టీ ఆవిర్భావ వేడుకలను గురువారం మండల కేంద్రంలోని కుమురం భీం చౌరస్తాలో ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంఎస్‌పీ పార్టీ కృషి చేస్తోందని ఎమ్మార్పీస్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల స్వతనారయణ అన్నారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల సంఘం జిల్లా కోకన్వీనర్ కోసన్‌కార్ అనిల్, వృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు దాసరి విఠల్‌గౌడ్, మహిళా నాయకులు మోర్లె రాజుబాయి, నాయకులు మహేశ్, నక్క పెద్ద శంకర్, దుర్గం బానయ్య, గోగర్ల సురేష్, ఇరుగురపు విఠల్, గోవింద్ పాల్గొన్నారు.

క్రీడల వల్లే ఉద్యోగం



క్రీడలపై చిన్ననాటి నుంచి ఆసక్తితో ప్రతీరోజు ప్రాక్టీస్ చేసేవాడిని. హ్యామర్‌త్రోలో పలుమార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నాను. క్రీడల్లో ప్రతిభను చాటినందుకు స్పోర్ట్స్ కోటా కింద నాకు రైల్వేలో ఉద్యోగం కూడా వచ్చింది. ప్రస్తుతం సికింద్రాబాద్ స్టేషన్‌లో చీఫ్ బుకింగ్ క్లర్క్‌గా పనిచేస్తున్నా. ఈ రోజు హ్యామర్‌త్రోలో 45 వయసు విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించడం ఆనందంగా ఉంది. గత మూడేళ్లుగా వరుసగా బహుమతులు సాధిస్తున్నా.

- దేవేందర్ సింగ్, హైదరాబాద్


అదృష్టంగా భావిస్తున్నా..



వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతీ ఏటా ఆడుతున్నా. రాష్ట్రస్థాయి పోటీల్లో ఆడడం అదృష్టంగా భావిస్తున్నా. లాంగ్ జంప్, 100 మీటర్ల పరుగులో 55 వయసు విభాగంలో పోటీలో తలపడుతున్నాను. గతేడాది హర్డిల్స్‌లో లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించాను. నేను రైల్వేస్‌లో సీటీసీగా పనిచేస్తున్నా.

- సంతానం, రైల్వే ఉద్యోగి, సికింద్రాబాద్

95 ఏళ్ల వయసులోనూ..



రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. 95 ఏళ్ల వయసు లోనూ పోటీల్లో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉంది. ప్రతీరోజూ క్రమం తప్పకుండా వాకింగ్, రన్నింగ్ చేస్తూ ఉంటా. స్వాతంత్ర్య ఉద్యమంలోనూ పాల్గొన్నాను. ఈ రోజు 95 వయసు విభాగం 5 కిలోమీటర్ల వాక్‌లో నాకు గోల్డ్ మెడల్ రావడం సంతోషంగా ఉంది.

- కత్తెరశాల కొమురయ్య, ఖిల్లా వరంగల్

అవార్డు లభించింది



పోటీలను నిరంతరం నిర్వహిస్తేనే పోటీతత్వం ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సీనియర్ క్రీడాకారులను ప్రోత్సాహించాలి. నేను వెటరన్స్ రాష్ట్రస్థాయి పోటీల్లోనే కాక జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఇప్పటివరకు 10 గోల్డ్‌మెడల్స్ సాధించా. స్వాత్రంత్య ఉద్యమకారుడిగా, క్రీడాకారుడిగా నన్ను గుర్తించిన కేంద్రం అవార్డును కూడా అందచేసింది.

- బి.శ్రీనివాస్‌రెడ్డి, వరంగల్, రాష్ట్రపతి సన్మాన గ్రహీత

అథ్లెటిక్స్ సంబరం



క్రీడాకారుడికి మెడల్‌ను అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఖేల్

- **అట్టహాసంగా రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్స్ పోటీలు**
- **ప్రారంభించిన విప్ ఓదెలు, అధికార ప్రతినిధి వేణుగోపాలాచారి**
- **తరలివచ్చిన క్రీడాకారులు, అభిమానులు**

రామకృష్ణాపూర్(చెన్నూర్): రామకృష్ణాపూర్‌లో క్రీడా సంబరం అంబరాన్నంటింది. రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. రెండ్రోజుల పాటు జరిగే ఈ పోటీలకు తెలంగాణ నుంచి అన్ని జిల్లాల క్రీడాకారులు హాజరయ్యారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఢిల్లీలో ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి, ఎమ్మెల్సీ పురాణం సతీశ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ జిల్లాల జట్లు గౌరవ వందనాన్ని సమర్పించాయి. క్రీడాకారుల మార్చ్‌ఫాస్ట్ ఆకట్టుకుంది. స్వాగత తోరణాలు, క్రీడా పతాకాలతో ఠాగూర్ స్టేడియం కళకళలాడింది. వివిధ జిల్లాల కెప్టెన్‌లచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం పోటీలను ప్రారంభించారు.

ఉత్సాహంగా మొదటి రోజు..

రెండు రోజుల పాటు జరిగే రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ పోటీల్లో మొదటి రోజు జరిగిన ఈవెంట్స్ ఉత్సాహంగా సాగాయి. 40 నుంచి 95 వయస్సు విభాగాల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజు పురుషులు, స్త్రీలకు వేర్వేరుగా 5 కిలోమీటర్ల వాక్, 10 కిలోమీటర్ల వాక్, డిస్కస్ త్రో, 800 మీటర్ల పరుగు, 100 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్ అంశాల్లో పోటీలు జరిగాయి. రెండోరోజు శుక్రవారం షాట్ పుట్, 200 మీటర్ల పరుగు, 400 మీటర్లు, 400 మీటర్ల రిలే, జావలీన్‌త్రో, హైజంప్, ట్రిపుల్ జంప్ అంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు.

దేశ గౌరవాన్ని కాపాడేది క్రీడలే

దేశ గౌరవాన్ని కాపాడేది క్రీడలేనని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు అన్నారు. మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని సింగరేణి ఠాగూర్ స్టేడియంలో నిర్వహిస్తున్న వెటరన్ అథ్లెటిక్ పోటీలకు విప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎంతోమంది క్రీడాకారులను తయారుచేసిన ఠాగూర్ స్టేడియం రాష్ట్రస్థాయి పోటీలకు ఆతిథ్యమివ్వడం సంతోషంగా ఉందన్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి వేణుగోపాలచారి మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తున్న వెటరన్స్‌ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ సతీశ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల పెంపొందుతాయని ఇవి రెండూ ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. డీఎస్పీ(సీఐడీ) రవికుమార్ మాట్లాడుతూ క్రీడల్లో రాజకీయాలతో ఎంతోమంది ప్రతిభగల క్రీడాకారులకు అవకాశాలు రాక ఎదగలేకపోతున్నారన్నారు. వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ గ్రూపులుగా చీలడంతో క్రీడాకారులు నష్టపోతున్నారని, గ్రూపులు వీడి వెటరన్ అథ్లెటిక్ క్రీడలకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వెటరన్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, బెల్లంపల్లి ఏసీపీ బాలుజాదవ్, మంచిర్యాల ఏసీపీ గౌస్‌బాబా,జెడ్పీటీసీ కంభగోని సుదర్శన్‌గౌడ్, సర్పంచ్ జాడిశ్రీనివాస్, మందమర్రి సీఐ రాంచందర్‌రావు, డీవైఎస్‌వో శ్రీకాంత్‌రెడ్డి, పీఈటీల సంఘం అధ్యక్షుడు మీనారెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రఘునాథ్, నాయకులు, క్రీడాసంఘాల బాధ్యులు, సమ్మయ్య, నర్సింగరావు, మేడిపెల్లి సంపత్, ప్రభాకర్, శ్రీరాములు, సురేందర్‌రావు, పీఈటీలు శ్రీనివాస్, నాగులు పాల్గొన్నారు.


ఐదుసార్లు గోల్డ్‌మెడల్ సాధించా



ఇప్పటివరకు రాష్ట్రస్థాయి పోటీలతో పాటు జాతీయ స్థాయి వెటరన్ అథ్లెటిక్స్‌లో చాలాసార్లు పాల్గొన్నా. 70 ఏళ్లపైబడి వయసు విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగుతో పాటు హర్డిల్స్‌లో పాల్గొంటూ విజయాలు సాధిస్తున్నాను. ఇప్పటికి ఐదు సార్లు గోల్డ్‌మెడల్, మూడు సిల్వర్ మెడల్స్ సాధించా.

- కె.థెరిస్సా, వరంగల్, రిటైర్డ్ నర్సింగ్ సూపరింటెండెంట్

ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి



క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. ముఖ్యంగా స్టేడియంలను ఏర్పాటు చేయడంతో పాటు క్రీడా సామగ్రిని అందించి ప్రోత్సాహిస్తే మరింతగా రాణించగల్గుతాం. నా వయసు 80 సంవత్సరాలు. అనునిత్యం క్రీడల్లో పాల్గొంటున్నందు వల్లే ఆరోగ్యంగా ఉంటున్నా. నాకు డిస్కస్‌త్రో ఈవెంట్‌లో ఇప్పటివరకు 8 గోల్ట్‌మెడల్స్, ఒక సిల్వర్ మెడల్ వచ్చాయి.

- సూర్యనారాయణ, సంగారెడ్డి, రిటైర్డ్ బీహెచ్ఈఎల్ ఉద్యోగి

ఏర్పాట్లు బాగాలేవు..



వెటరన్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటున్నందుకు సంతోషంగా ఉన్నప్పటికీ నిర్వాహకులు ఏర్పాట్లు సరిగా చేయలేదు. మాకు వసతి కల్పించిన పాఠశాలలో టాయిలెట్స్ లేవు. నీటి సౌకర్యం కూడా సరిగా లేక పోవడంతో స్నానాలకు ఇబ్బందిపడ్డాం. వెటరన్స్ పోటీల్లో 65 వయసు విభాగంలో 100 మీటర్లు, 200, 400 మీటర్ల పరుగులో ఇప్పటివరకు 70 గోల్ట్‌మెడల్స్, 50 సిల్వర్, 30 బ్రాంజి మెడల్స్ సాధించా. ఇన్ని మెడల్స్ అందుకున్న ఏకైక మహిళగా నాకు గుర్తింపు రావడం గర్వంగా ఉంది.

- టి. రామానుజమ్మ, సిరిసిల్ల రాజన్న జిల్లా



ప్రతిజ్ఞ చేస్తున్న ఆయా జిల్లాల కెప్టెన్లు



పరుగు పందెంలో పాల్గొన్న క్రీడాకారులు

ఫిట్‌నెస్

చలాకీ మగువ





జిమ్‌లో కసరత్తు చేస్తున్న మహిళలు









ఎదులాపురం(ఆదిలాబాద్): ఆకాశంలో సగమై.. అన్నిరంగాల్లో దూసుకెళ్తున్న మహిళలు.. ఆరోగ్య రక్షణలోనూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. మొన్నటి వరకు మైదానాల్లో నడకకు ప్రాధాన్యమిచ్చిన స్త్రీలు.. ఇటీవల కాలంలో జిమ్‌ల బాటపడుతున్నారు. ఒకప్పుడు జిమ్ అంటే మగవాళ్ల కోసమే అని భావించేవారు. ముఖ్యంగా చిన్న పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇది మరింత ఎక్కువగా ఉండేది. కానీ ప్రస్తుతం పరిస్థితులు మారాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంట్లో పనులన్నీ చేసే మహిళలు ఎలాంటి వ్యాయామం అవసరం లేదనే భావన నుంచి బయటపడుతున్నారు. వ్యాయామానికి, మానసిక ప్రశాంతతకు జిమ్ బాట పడుతున్నారు.

మహిళలకు స్పెషల్ బ్యాచ్..

ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గల జిమ్‌లో సాధారణంగా ఎక్కువ మంది యువకులే వస్తారు. కానీ ఆరు నెలలుగా సాయంత్రం మహిళల కోసం అదే జిమ్‌లో ప్రత్యేకంగా ఒక బ్యాచ్ నిర్వహిస్తున్నారు. దీంతో మహిళలు జిమ్‌లో చేరుతున్నారు. ప్రస్తుతం సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు కొనసాగుతున్న ఈ బ్యాచ్‌లో 20కి పైగా మంది మహిళలు ఉన్నారు. త్వరలో మరో బ్యాచ్‌ను ప్రారంభించే ఆలోచనలో ఉన్నారు జిమ్ నిర్వాహకులు.

- **మహిళల్లో పెరుగుతున్న ఆరోగ్య స్పృహ**
- **జిమ్‌లో అతివల కసరత్తులు**
- **'ఇందిరా ప్రియదర్శిని'లో మహిళలకు స్పెషల్ బ్యాచ్**

ఆరోగ్యమే మహాభాగ్యం..



ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. ఆరోగ్యం బాగుంటేనే జీవితంలో ఏదైనా సాధించవచ్చని అర్థం. పురుషులకైనా.. మహిళలకైనా.. ఇదే వర్తిస్తుంది. అందుకే పురుషులతో సమానంగా మహిళలు కూడా ఆరోగ్య పరిరక్షణకు నడుం బిగిస్తున్నారు. నడకతో ప్రారంభమైన ఆరోగ్య స్పృహ మహిళలను జిమ్ వైపు నడిపిస్తోంది. 30 ఏళ్లు దాటితే చాలు ఉబకాయం, అతి బరువు, బీపీ, షుగర్, కీళ్లనొప్పులు, మోకాళ్ల నొప్పులు, స్పాండిలైటీస్ వంటివి వస్తుండడం ఈరోజుల్లో సాధారణంగా మారింది. వీటి నుంచి విముక్తి పొందడానికి చికిత్సలు తీసుకుంటూనే వైద్యుల సలహాలు, సూచనల మేరకు మహిళలు వ్యాయామం వైపు మళ్లుతున్నారు. జిమ్‌కు వెళ్లిన వారిలో చాలా మంది తాము బరువు తగ్గామని, ఎంతో చలాకీగా ఉండగలుగుతున్నామని చెప్తున్నారు.

అందుబాటులో అధునాతన పరికరాలు..

పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఆడవాళ్ల కోసం సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు ప్రత్యేకంగా ఒక బ్యాచ్‌ని కేటాయించారు. ప్రస్తుతం ఆడవాళ్లకు ఎటువంటి ఎంట్రీ ఫీజు తీసుకోవడం లేదు. నెలకు రూ. 500 ఫీజు తీసుకుంటూ శిక్షకుడి ద్వారా శిక్షణ ఇప్పిస్తున్నారు. ప్రస్తుతం ఈ జిమ్‌లో మెట్రో నగరాల్లోని ప్రైవేట్ జిమ్‌లకు ఏమాత్రం తీసిపోని విధంగా అన్ని అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నాయి. వాకింగ్ కోసం ట్రెడ్‌మిల్, కొవ్వు కరిగించడానికి వైబ్రేటర్, కాళ్లు, చేతుల వ్యాయామం కోసం సైక్లింగ్, థైస్ మిషన్లతో పాటు కెట్టీ బాల్స్, షోల్డర్లకు, ల్యాడ్స్ మిషన్లు, డంబుల్స్, వేయిట్ లిఫ్టింగ్, ఇతరాత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయి.


క్రమంగా బరువు తగ్గుతున్నా..



నేను ఐదు నెలలుగా జిమ్‌కు రెగ్యులర్‌గా వస్తున్నాను. బరువు కాస్త ఎక్కువగా ఉండడంతో వ్యాయామం చేయాలని వైద్యులు సూచించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళల కోసం సాయంత్రం స్పెషల్ బ్యాచ్ రన్ చేస్తున్నట్లు తెలియడంతో అడ్మిషన్ తీసుకున్నాను. నిత్యం జిమ్ చేయడంతో బరువు క్రమంగా తగ్గుతున్నాను. చాలా సంతోషంగా ఉంది.

- హర్షిత, శాంతినగర్, ఆదిలాబాద్

బద్ధకం పోయింది..



మొదట్లో జిమ్‌కు వెళ్లడం కొంత బద్ధకంగా అనిపించేది. నెల రోజుల తర్వాత అలవాటైంది. ఇప్పుడు ఎంతో హుషారుగా అన్పిస్తోంది. ట్రైనర్ సూచనల మేరకు క్రమ పద్ధతిలో కసరత్తులు చేయడంతో గతంలో కంటే ఉల్లాసంగా అనిపిస్తోంది.

- విజయ, టీచర్స్‌కాలనీ, ఆదిలాబాద్

నాలుగు నెలలుగా జిమ్ చేస్తున్నా..



ప్రతీరోజు జిమ్ చేయాలని ఉన్నప్పటికీ పట్టణంలో మహిళలకు ప్రత్యేకంగా జిమ్ లేకపోవడం ఇబ్బందిగా ఉండేది. కానీ ప్రస్తుతం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో మహిళల కోసం సాయంత్రం పూట స్పెషల్ బ్యాచ్ నడపడం బాగుంది. గత నాలుగు నెలలుగా ప్రతిరోజు జిమ్ చేస్తున్నాను.

- పార్వతి, హౌజింగ్‌బోర్డ్, ఆదిలాబాద్

స్పందన బాగుంది..



జిమ్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా బ్యాచ్ సాధ్యమవుతుందో లేదో.. అనుకున్నాం. కానీ మహిళల నుంచి మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం ఒక బ్యాచ్ మాత్రమే నడుపుతున్నాం. మరింత మంది అడ్మిషన్లు కావాలని అడుగుతున్నారు. త్వరలోనే మరో బ్యాంచ్ ప్రారంభించే ఆలోచనలో ఉన్నాం.

- ఎన్.రమేశ్, జిమ్ ట్రైనర్